3rd ANNIVERSARY CELEBRATIONS
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు




ఏపీలో ఇక వర్షాలు తగ్గాయా.?


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | శనివారం 14 డిసెంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 317/ పేజీలు : 8 / వెల : రూ.5/-


## మహాకుంభ మేళాలో తొలిసారి
# ఏఐ,చాట్‌బాట్ సేవలు

ప్రధాని నరేంద్ర మోదీ

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ మహాకుంభమేళాకు సంబంధించిన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు.

- తొలిసారి ఏఐ, చాట్‌బాట్ సేవలు వినియోగించుకోబోతున్నాం
- ఎటువంటి ప్రమాదాలు జరగకుండా రోబోటిక్ ఫైర్ టెండర్లను ఏర్పాటు
- దేశప్రజలంతా తరలి రావాలని పిలుపునిచ్చారు
- ఈ ప్రయాగ్‌రాజ్ భూమిపై కొత్త చరిత్ర సృష్టించబోతోంది
- ఈ వేడుకను ప్రపంచ దేశాలు చర్చించుకునే మహా యజ్ఞంగా నిర్వహిస్తాం
- భారత్ అంటేనే పవిత్ర స్థలాలకు పుట్టినిల్లు..
- ఈ రోబోలు మెట్లు ఎక్కడంతో పాటు మంటలను సైతం అదుపు చేస్తాయి



అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనమైన మహా కుంభమేళా ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో వచ్చే ఏడాది జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ పర్యటనకు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ మహాకుంభమేళాకు సంబంధించి పలు ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ ఉత్సవాల్లో తొలిసారి ఏఐ, చాట్‌బాట్ సేవలు వినియోగించుకోబోతున్నామని పేర్కొన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా రోబోటిక్ ఫైర్ టెండర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశప్రజలంతా ..2లో..

## ఏపీ అభివృద్ధికి సీఎం చంద్రబాబు..
# అవిశ్రాంత కృషి

- ప్రతిఒక్కరి భవిష్యత్తు బాగుండాలనే లక్ష్యంతో ఈ డాక్యుమెంట్‌ను రూపొందించారు
- పరిపాలన అంటే పారిశ్రామికవేత్తలను తరిమేసి ప్రజావేదికలు కూల్చటం కాదు..
- దేశంలో విజన్ డాక్యుమెంట్‌కు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు..
- విజన్ 2020 ఫలాలు నేడు కళ్ల ముందు కనిపిస్తున్నాయన్నారు
- విశ్వనగరంగా మారిన హైదరాబాద్.. నాడు విజన్ 2020 ఆలోచనల నుంచి పుట్టిందే..
- అదేవిధంగా రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపేందుకు సీఎం అహర్నిశలు కృషి చేస్తున్నారు
- ఏపీని మళ్లీ నంబర్‌వన్‌గా నిలబెట్టేందుకే ప్రయత్నాలు సాగుతున్నాయి
- రేపటి ఎన్నికల గురించి ఆలోచించే రాజకీయ నాయకుడు కాదు
- రేపటితరం గురించి ఆలోచించే రాజనీతిజ్ఞుడని చంద్రబాబు అని మంత్రి కొనియాడారు
- స్వర్ణాంధ్రప్రదేశ్2047 విజన్‌ను పది సూత్రాలతో సీఎం ఆవిష్కరించారు
- ఏపీ ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్



**విజయవాడ:** స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్ రూపకల్పన వెనక సీఎం చంద్రబాబు అవిశ్రాంత కృషి ఉందని ఏపీ ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ప్రతిఒక్కరి భవిష్యత్తు బాగుండాలనే లక్ష్యంతో ఈ డాక్యుమెంట్‌ను రూపొందించినట్లు చెప్పారు. దేశంలో విజన్ డాక్యుమెంట్‌కు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారని, విజన్ 2020 ఫలాలు నేడు కళ్ల ముందు కనిపిస్తున్నాయన్నారు. పరిపాలన అంటే పారిశ్రామికవేత్తలను తరిమేసి ప్రజావేదికలు కూల్చటం కాదని ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని హితవు పలికారు. విశ్వనగరంగా మారిన హైదరాబాద్.. నాడు విజన్ 2020 ఆలోచనల నుంచి పుట్టిందేనని పయ్యావుల గుర్తుచేశారు. అదేవిధంగా రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపేందుకు సీఎం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఏపీని మళ్లీ నంబర్‌వన్‌గా నిలబెట్టేందుకే ప్రయత్నాలు సాగుతున్నాయని చెప్పారు. ఐటీ, డ్రిప్ ఇరిగేషన్ గురించి 30ఏళ్ల క్రితం చంద్రబాబు చేసిన ఆలోచనలు ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపాయని మంత్రి పయ్యావుల ఆనందం వ్యక్తంచేశారు. రేపటి ఎన్నికల గురించి ఆలోచించే రాజకీయ నాయకుడు కాదు, రేపటితరం గురించి ఆలోచించే రాజనీతిజ్ఞుడని చంద్రబాబు అని మంత్రి కొనియాడారు. స్వర్ణాంధ్రప్రదేశ్2047 విజన్‌ను పది సూత్రాలతో సీఎం ఆవిష్కరించారు. స్వర్ణాంధ్ర 2047 జాతికి, రాష్ట్ర ప్రజలకు అంకితం అంటూ ఉన్న విజన్ డాక్యుమెంట్‌పై సీఎం చంద్రబాబుతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, స్థానిక ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోండా ఉమా, ఉన్నతాధికారులు సంతకాలు చేశారు.

# కొత్త లెక్కలు వేస్తున్న వైసీపీ

### అగ్రనేత వ్యాఖ్యల వెనక ఉన్న ఆంతర్యం ఏంటి..?

### ఎన్నికల్లో ఇంతటి ప్రతికూల ఫలితాలు వచ్చినా...
### ఊహించని డ్యామేజ్ జరిగినా..వైసీపీలో ఇంకా మార్పులు ఆగట్లేదు

- అసలు ప్రభుత్వ ఏర్పాటుపై వైసీపీ లెక్క ఏంటి..? ..ఎన్నికపై జగన్ వ్యూహాలు ఏంటి?
- ప్రభుత్వం తమదే అంటున్న వైసీపీ నేతల వ్యాఖ్యల వెనక ఉన్న ఆంతర్యం ఏంటి..?
- సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత వైసీపీకి పునర్వవైభవం తీసుకువచ్చే దిశగా అడుగులు
- నూతన ఉత్సాహంతో ఎన్నికలకు కేడర్‌ను సిద్ధం చేస్తోంది వైసిపి
- ఎన్నికల ఫలితాలపై ఇప్పటికే అన్ని లెక్కలను సిద్ధం చేసుకున్న వైసీపీ
- అధినాయకత్వం ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నా, ఇప్పటి నుంచే తమ కార్యాచరణ సిద్ధం
- ఎన్నికల ఫలితాలతో వైసీపీ పూర్తిగా డీలాపడటంతో ఇప్పటి నుంచే ఎన్నికల కోసం వైసీపీ లెక్కలు చేస్తోంది
- జమిలి ఎన్నికలకు తాము మొదటి నుంచి ఆమోదం తెలిపామన్న విషయాన్ని స్పష్టం చేశారు...

2లో

ఎన్నికల్లో ఇంతటి ప్రతికూల ఫలితాలు వచ్చినా... ఊహించని డ్యామేజ్ జరిగినా.. వైసీపీలో ఇంకా మార్పులు ఆగట్లేదు. ఆ మార్పుల్లో భాగంగా ఖాళీ అయిన స్థానాల్లో కొత్తవారి నియామకానికి, భారీ కసరత్తే చేయాల్సి వస్తోంది.



సార్వత్రిక ఎన్నికల్లో జరిగిన నష్టాన్ని పూడ్చుకోవడానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటి నుంచే కసరత్తు మొదలు పెట్టింది. ఏపీలో పోయిన చోట వెతుక్కోవడంతో పాటు రాబోయే ఎన్నికలకు కార్యకర్తలను ఇప్పటి నుంచే సిద్ధం చేసుకుంటోంది. ఏపీలో ప్రభుత్వాలు ఏవైనా పరిణామాలు ఎలా ఉన్నా విజయం మాత్రం తమదే అంటూ ధీమా వ్యక్తం చేస్తోంది వైసీపీ. అసలు ప్రభుత్వ ఏర్పాటుపై వైసీపీ లెక్క ఏంటి..? ఎన్నికపై జగన్ వ్యూహాలు ఏంటి? ప్రభుత్వం తమదే అంటున్న వైసీపీ నేతల వ్యాఖ్యల వెనక ఉన్న ఆంతర్యం ఏంటి..? అన్నదీ హాట్ టాపిక్‌గా మారింది. సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత



‘స్వర్ణాంధ్ర @ 2047’ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించిన

## సీఎం చంద్రబాబు

**ఐశ్వర్య, ఆరోగ్య, ఆనందాంధ్రప్రదేశ్ (వెల్దీ, హెల్దీ, హ్యాపీ) సాకారమే లక్ష్యం**

- ‘పది సూత్రాలు.. ఒక విజన్’ పేరిట డాక్యుమెంట్ ఆవిష్కరణ
- జాతికి, రాష్ట్ర ప్రజలకు ఇది అంకితమని రాసి సంతకం చేశారు
- పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు సంతకాలు

ఐశ్వర్య, ఆరోగ్య, ఆనందాంధ్రప్రదేశ్ (వెల్దీ, హెల్దీ, హ్యాపీ) సాకారమే లక్ష్యంగా ‘స్వర్ణాంధ్ర ఏ 2047’ విజన్ డాక్యుమెంట్ ను ఏపీ సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రులు పాల్గొన్నారు. ‘పది సూత్రాలు.. ఒక విజన్’ పేరిట డాక్యుమెంట్‌ను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. జాతికి, రాష్ట్ర ప్రజలకు ఇది అంకితమని రాసి సంతకం చేశారు. అనంతరం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు సంతకాలు చేశారు.

## సరికొత్త చరిత్రకు విజన్ డాక్యుమెంట్..
# ఆవిష్కరణ నాంది!

డాక్యుమెంట్ ఆవిష్కరణ సరికొత్త చరిత్రకు నాంది

### స్వర్ణాంధ్ర విజన్ 2047.. రాష్ట్ర దశ, దిశను మారుస్తుంది



- వైకాపా హయాంలో ఊహించిన దానికంటే ఎక్కువ విధ్వంసం జరిగింది
- పరిపాలన ప్రారంభించిన 6 నెలల్లోనే విజన్ డాక్యుమెంట్ రూపొందించాం
- తెలుగుజాతి ప్రపంచంలోనే నంబర్ 1గా నిలవాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నాం
- దేశంలోనే ఏపీ అగ్రగామిగా నిలవాలనే సంకల్పంతో ఉన్నాం
- నేడు 3 వేల డాలర్ల కంటే తక్కువగా తలసరి ఆదాయం ఉంది
- 2047 నాటికి 42 వేల డాలర్లకు తలసరి ఆదాయం పెరగాలన్నది లక్ష్యం
- విజన్ డాక్యుమెంట్ కోసం 17 లక్షల మంది తమ ఆలోచనలు పంచుకున్నారు
- సంస్కరణల ద్వారానే ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకురాగలం
- అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యం
- పేదరికం లేని సమాజం అనేది మంత్రంగా తయారు కావాలి
- ఆర్థిక అసమానతలను తగ్గించాలి. పీ4 విధానంలో పేదరిక నిర్మూలన చేయాలి
- విజన్ 2047లో భాగంగా ప్రతి ఇంటి నుంచి పారిశ్రామికవేత్త తయారు కావాలి
- నైపుణ్య శిక్షణ ఇప్పించి.. మానవ వనరులను అభివృద్ధి చేస్తాం..
- వ్యవసాయానికి సాంకేతికతను అనుసంధానించే అంశాన్ని విజన్‌లో చేర్చాం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**విజయవాడ:** స్వర్ణాంధ్ర విజన్ 2047.. రాష్ట్ర దశ, దిశను మారుస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. విజయవాడలో స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. డాక్యుమెంట్ ఆవిష్కరణ సరికొత్త




చరిత్రకు నాంది అన్నారు. వైకాపా హయాంలో ఊహించిన దానికంటే ఎక్కువ విధ్వంసం జరిగిందని చెప్పారు. పరిపాలన ప్రారంభించిన 6 నెలల్లోనే విజన్ డాక్యుమెంట్ రూపొందించామన్నారు. “తెలుగుజాతి ప్రపంచంలోనే నంబర్ 1గా నిలవాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నాం. దేశంలోనే ఏపీ అగ్రగామిగా నిలవాలనే సంకల్పంతో ఉన్నాం. నేడు 3 వేల డాలర్ల కంటే తక్కువగా తలసరి ఆదాయం ఉంది. 2047 నాటికి 42 వేల డాలర్లకు తలసరి ఆదాయం పెరగాలన్నది లక్ష్యం. విజన్ డాక్యుమెంట్ కోసం 17 లక్షల మంది తమ ఆలోచనలు పంచుకున్నారు. సంస్కరణల ద్వారానే ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకురాగలం. అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యం. పేదరికం లేని సమాజం అనేది మంత్రంగా తయారు కావాలి. ఆర్థిక అసమానతలను తగ్గించాలి. పీ4 విధానంలో ..2వ పేజీలో

# కొత్త లెక్కలు వేస్తున్న వైసీపీ..

(మొదటిపేజి తరువాయి)
వైసీపీకి పునర్వవైభవం తీసుకువచ్చే దిశగా ఆ పార్టీ నేతలు అడుగులు వేస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా మళ్ళీ పర్యటించి, ఏపీలో పట్టు నిలుపుకునేందుకు పార్టీ నేతలను కార్యకర్తలను ఆ పార్టీ అధినాయకత్వం ఇప్పటినుంచే సిద్ధం చేస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి ఫలితాల తర్వాత ఆయా లోటుపాట్లను సరిదిద్ది, నూతన ఉత్సాహంతో ఎన్నికలకు కేడర్‌ను సిద్ధం చేస్తోంది వైసిపి. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం కార్యకర్తల్లో నేతలు అంతా చెల్లా చదురవడంతో వారందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చేందుకు నేరుగా వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆ బాధ్యతలను భుజానికి వేసుకున్నారు. అందులో భాగంగానే ఎన్నికల ఫలితాలు వెలువడిన మూడు నెలల్లోనే కొత్త జిల్లా కమిటీలు,కొత్త అధ్యక్షులు,నూతన నియోజకవర్గ సమన్వయ కర్తలు, నూతన అనుబంధ సంఘాల విభాగాల నేతలను నియమించి పార్టీలో కొత్త జోష్ తీసుకొస్తున్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి మానిటర్ చేసేందుకు ఎప్పటికప్పుడు కొత్త టీములను సైతం సిద్ధం చేసుకుంటున్నారు వైఎస్ జగన్. ఎన్నికల ఫలితాలపై ఇప్పటికే అన్ని లెక్కలను సిద్ధం చేసుకున్న వైసీపీ, అధినాయకత్వం ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నా, ఇప్పటి నుంచే తమ కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. ఎన్నికల ఫలితాలతో వైసీపీ పూర్తిగా డీలాపడటంతో ఇప్పటి నుంచే ఎన్నికల కోసం వైసీపీ లెక్కలు చేస్తోంది. 2019 ఎన్నికల ఫలితాలను పునరావృతం చేయాలన్న సంకల్పంతో ప్రస్తుతం పార్టీ కేడర్‌ను సిద్ధం చేసుకుంటుంది. జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఆమోదించిన నేపథ్యంలో జమిలి ఎన్నికలు వస్తాయన్న యోచనలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం ఆయా ఎన్నికల్లో కచ్చితంగా వైసీపీ విజయం సాధిస్తుందన్న ఆశాభావం చేస్తుంది. అందులో భాగంగానే గత ఎన్నికల్లో జరిగిన తప్పులు పునరావృత్తం కాకుండా కేడర్‌కు, లీడర్లకు మధ్య గ్యాప్ లేకుండా ఎన్నికల కోసం సమాయత్తం చేస్తోంది. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే జిల్లాల పర్యటనకు రంగం సిద్ధం చేసుకుంటున్న వేళ జమిలి ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి కార్యకర్తకు ప్రతి నేతకు భరోసా ఇచ్చే దిశగా జగన్ అడుగులు వేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతోనే అధినాయకత్వం సైతం రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ సమస్యలపై ఆందోళన చేపట్టడంతో పాటుగా పార్టీకి దూరంగా ఉన్న ప్రతి కార్యకర్తను దగ్గర అయ్యేలా చూడాలంటూ ఆయా జిల్లా నాయకత్వాలకు రాష్ట్ర అధినాయకత్వం స్పష్టమైన ఆదేశాలను పంపింది. ఇప్పటికే వైఎస్ జగన్ కార్యకర్తలపై దాడులు ప్రతి దాడులు జరిగిన చోట పరామర్శల పేరుతో పర్యటనలు చేయడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల పరిధిలో పార్టీ పరిస్థితి నాయకత్వం మార్పు కొత్త అధ్యక్షులు నియామకం రీజనల్ కోఆర్డినేటర్ల బాధ్యతలు అప్పగించడం లాంటి అంశాలను ప్రత్యేకంగా తీసుకొని ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్నారు. వైసీపీ కేంద్ర కార్యాలయం వేదికగా వరుస సమావేశంలో నిర్వహించడంతోపాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అవుతున్నారు. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు పార్టీ తరపున ఎన్నికైన ప్రతి ఒక్కరికి పార్టీ తరపున భరోసా ఇస్తూనే జమిలి ఎన్నికలకు సిద్ధం కావాలంటూ జగన్మోహన్ రెడ్డి నేరుగా పిలుపునిస్తున్నారు. జమిలి ఎన్నికలను పెంచాలని కేంద్రం అడుగులు వేస్తున్న వేళ ఏపీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సైతం అందుకు తగ్గట్టుగానే తన కార్యాచరణను సిద్ధం చేసుకుంటుంది. జమిలి ఎన్నికలకు తాము మొదటి నుంచి ఆమోదం తెలిపామన్న విషయాన్ని స్పష్టం చేస్తూనే ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తాము విజయం సాధిస్తామంటూ కార్యకర్తలకు నేతలకు భరోసా ఇస్తోంది. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, జరిగిన పరిణామాలు దృష్ట్యా తమకంటూ ఉన్న ఓటు బ్యాంకు ఎక్కడకు దూరం కాలేదని అధిష్టానం భావిస్తోంది. పార్టీ తరఫున జరిగిన లోటు పాట్ల చెక్ పెట్టామని, ఏపీలో ప్రజలు మళ్లీ తిరిగి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పట్టం కడతారని వైసీపీ నేతలు అంటున్నారు. జగన్ మోహన్ రెడ్డి పరిపాలన పరమైన అంశాల విషయంలో ప్రజల్లో ఎక్కడ ఇబ్బందులు లేవని, జమిలి ఎన్నికలను వైసిపి స్వాగతిస్తుందని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా తాము విజయం సాధిస్తామంటూ వైసీపీ అధినాయకత్వం స్పష్టంగా చెబుతోంది. అందులో భాగంగానే ఎప్పటి నుంచే పార్టీ కేడర్‌ను సిద్ధం చేసుకుంటూనే మరోసారి అధికారాన్ని చేపట్టడమే లక్ష్యంగా జమిలి ఎన్నికలకు సిద్ధమవుతామని వైసీపీ ప్రకటిస్తోంది. ఇదే అంశాన్ని వైఎస్ జగన్ మీడియా సమావేశం వేదిక స్పష్టం చేశారు. జెమిలి ఎన్నికలు ఎప్పుడొచ్చినా తాము సిద్దంగా ఉన్నామని ఆ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ఆయన నిర్మోహమాటంగా చెప్పేస్తున్నారు. ఇదిలా ఉంటే జమిలి ఎన్నికలపై వైసీపీ వేస్తున్న లెక్కల విషయంలో కూటమి ప్రభుత్వం మాత్రం అందుకు భిన్నమైన ప్రకటన చేస్తోంది. జెమిలి ఎన్నికలు ఎప్పట్లో లేవని కేవలం పార్టీ కార్యకర్తలను నేతలను నాయకత్వాన్ని దగ్గర చేసుకునే ప్రయత్నంలో భాగంగాని జెమిలి ఎన్నికలంటూ కొత్త అంశాన్ని వైసీపీ తెరపైకి తీసుకువచ్చిందంటున్నారు. తమ ఉనికిని కాపాడుకునేందుకు కొత్త ఎత్తులు వేస్తోందని రాష్ట్రమంత్రులు ధ్వజమెత్తారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా విజయం సాధిస్తామన్న ప్రకటనను పదేపదే చెప్పి పార్టీకి దూరమైన కార్యకర్తలను నేతలను దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారని, వరసగా పార్టీని వీడుతున్న నేతల విషయంలో ఏం చేయాలో అర్థం కాని వైసీపీ అధినాయకత్వం జెమినీ పేరుతో రాంగ్ ట్రాక్ పట్టిస్తున్నారు అంటూ మంత్రులు మండిపడుతున్నారు. ఎన్నికలు ఏమైనా ఎప్పుడు వచ్చినా కూడా మళ్లీ తిరిగి కూటమి ప్రభుత్వం అధికారులకు వస్తుందంటూ స్పష్టం చేస్తున్నారు. మొత్తానికి ఏపీలో ఎన్నికల సంగతి అటూ ఉంచితే, అధికార, విపక్షాలు ఎవరికి వారు కొత్త లెక్కలను సిద్ధం చేసుకుంటారు.

## సరికొత్త చరిత్రకు విజన్ డాక్యుమెంట్
# ఆవిష్కరణ నాంది!

(మొదటిపేజి తరువాయి) పేదరిక నిర్మూలన చేయాలి. నాడు విజన్ 2020 సంకల్పంలో భాగంగా ప్రతి ఇంటి నుంచి ఐటీ ఉద్యోగి వచ్చారు. విజన్ 2047లో భాగంగా ప్రతి ఇంటి



నుంచి పారిశ్రామికవేత్త తయారు కావాలి. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి కల్పనే లక్ష్యం. పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తూ ఉద్యోగాలిప్పించే దిశగా కృషి చేస్తున్నాం. నైపుణ్య శిక్షణ ఇప్పించి.. మానవ వనరులను అభివృద్ధి చేస్తాం. నీటి భద్రతకు ప్రాధాన్యమివ్వాలనే కరవు రహిత ఏపీకి శ్రీకారం చుడుతున్నాం. వ్యవసాయానికి సాంకేతికతను అనుసంధానించే అంశాన్ని విజన్‌లో చేర్చాం" అని చంద్రబాబు అన్నారు.

## మహాకుంభ మేళాలో తొలిసారి
# ఏఐ, చాట్‌బాట్ సేవలు

(మొదటిపేజి తరువాయి) తరలి రావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఏడాది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు నిర్వహించనున్న మహా కుంభమేళాకు ఏర్పాట్లు చేస్తున్న కార్మికులను, అధికారులను ప్రధాని అభినందించారు. "ఈ ప్రయాగ్‌రాజ్ భూమిపై కొత్త చరిత్ర సృష్టించబోతోంది. మహా కుంభమేళాతో దేశం సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థితికి చేరుకుంటుంది. ఈ వేడుకను ప్రపంచ దేశాలు చర్చించుకునే మహా యజ్ఞంగా నిర్వహిస్తాం. భారత్ అంటేనే పవిత్ర స్థలాలకు పుట్టినిల్లు" అని ప్రధాని పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో సిబ్బంది చేరుకోలేని ప్రాంతాలకు వెళ్లేందుకు మూడు రోబోటిక్ ఫైర్ టెండర్లను ఉపయోగిస్తారని.. ఈ రోబోలు మెట్లు ఎక్కడంతో పాటు మంటలను సైతం అదుపు చేస్తాయని అధికారులు పేర్కొన్నారు. దీంతోపాటు 35 మీటర్ల ఎత్తు నుంచి నీటిని స్ప్రే చేసే ఆర్టిక్యులేటింగ్ వాటర్ టవర్‌లు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అగ్నిమాపక సేవల కోసం గత కుంభమేళాకు రూ.6 కోట్లు కేటాయించగా.. ప్రస్తుతం దాన్ని రూ.67 కోట్లకు పెంచినట్లు తెలిపారు.

# అల్లు అర్జున్‌కు 14 రోజుల రిమాండ్


**సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో సినీ నటుడు**
**అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్**
**పోలీసులు ఆయన్ను చంచల్‌గూడ జైలుకు తరలించారు**
**ఈ నెల 27 వరకు నాంపల్లి కోర్టు అల్లు అర్జున్‌కు రిమాండ్ విధించింది**
**సౌత్ ఈస్ట్ జోన్ ఏసీపీ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు**
**జైలు వద్దకు అల్లు అర్జున్ అభిమానులు భారీగా తరలి వస్తారన్న సమాచారంతో పోలీసులు అప్రమత్తం**



**హైదరాబాద్:** సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో సినీ నటుడు అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. పోలీసులు ఆయన్ను చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈ నెల 27 వరకు నాంపల్లి కోర్టు అల్లు అర్జున్‌కు రిమాండ్ విధించింది. అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలు వద్ద పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. సౌత్ ఈస్ట్ జోన్ ఏసీపీ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. జైలు వద్దకు అల్లు అర్జున్ అభిమానులు భారీగా తరలి వస్తారన్న సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.

# ఏపీలో ఇక వర్షాలు తగ్గాయా.?

**గల్ఫ్ ఆఫ్ మన్నార్, దానికి ఆనుకుని ఉన్న కొమోరిన్ ప్రాంతంపై గల అల్పపీడనము ఇప్పుడు లక్షద్వీప్ దానికి ఆనుకుని ఉన్న మాల్దీవుల మీద ఉంది. ఆ వాతావరణ వివరాలు ఇలా..**



గల్ఫ్ ఆఫ్ మన్నార్, దానికి ఆనుకుని ఉన్న కొమోరిన్ ప్రాంతంపై గల అల్పపీడనము ఇప్పుడు లక్షద్వీప్ దానికి ఆనుకుని ఉన్న మాల్దీవుల మీద ఉంది. సంబంధిత ఎగువ వాయు ఉపరితల ఆవర్తనము సగటు సముద్ర మట్టానికి 5.8 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉంది. ఇది రాగల 24 గంటల్లో పశ్చిమ దిశగా కదిలి బలహీన పడే అవకాశం ఉంది. డిసెంబర్ 14, 2024 నాటికి దక్షిణ అండమాన్ సముద్రంపై ఎగువ వాయు ఉపరితల ఆవర్తనము ఏర్పడే అవకాశము ఉన్నది తదుపరి 48 గంటల్లో అది అల్పపీడనముగా మారి పశ్చిమ-వాయువ్య దిశగా తమిళనాడు తీరాల వైపు కదులుతుంది. ఆంధ్ర ప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణములో ఈశాన్య / తూర్పు దిశ గా గాలులు వీస్తున్నాయి.

# కానిస్టేబుల్ అభ్యర్థులకు గుడ్‌న్యూస్..

## ఈ నెలాఖర్నుంచి దేహదారుఢ్య పరీక్షలు షురూ

**దాదాపు మూడేళ్లుగా ఎదురు చూస్తున్న కానిస్టేబల్ దేహదారుఢ్య పరీక్షలు ఎట్టకేలకు నిర్వహించేందుకు రాష్ట్ర సర్కార్ ముందుకొచ్చింది. ఈ మేరకు తాజాగా ఫిజికల్ ఈవెంట్స్ షెడ్యూల్ ను విడుదల చేసింది..**

**అమరావతి, డిసెంబర్ 13:** ఆంధ్రప్రదేశ్ కానిస్టేబుల్ నియామక ప్రక్రియకు సంబంధించిన దేహదారుఢ్య పరీక్షలకు ఎట్టకేలకు మోక్షం లభించింది. డిసెంబర్ 30



నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 1 వరకు నిర్వహించనున్నట్లు పోలీసు నియామక మండలి ఛైర్మన్ ఎం రవిప్రకాశ్ ప్రకటించారు. ఉమ్మడి జిల్లాల్లోని అన్ని ప్రధాన కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. హాల్ టికెట్లు డిసెంబర్ 18 నుంచి 29 వరకు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని, వాటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అన్నారు. ఇందుకు సంబంధించి ఏవైనా సందేహాలుంటే 94414 50639 లేదా 91002 03323 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 6,100 పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి 2022 నవంబరు 28న నోటిఫికేషన్ విడుదలవగా.. గతేడాది జనవరి 22న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు 4,58,219 మంది హాజరయ్యారు. గతేడాది ఫిబ్రవరి 5న ప్రిలిమ్స్ ఫలితాలు కూడా వెలువడ్డాయి. తదుపరి దశకు 95,209 మంది అభ్యర్థులు ఎంపికవగా.. అప్పటినుంచి ఉత్తీర్ణులైన అభ్యర్థులంతా ఫిజికల్ టెస్టుల కోసం సన్నద్ధమవుతున్నారు. దాదాపు మూడేళ్లగా కానిస్టేబుల్ నియామక ప్రక్రియ నానుతూనే ఉంది. అయితే పీఎంటీ, పీఈటీ నిర్వహణ తేదీలను కూటమి సర్కార్ విడుదల చేసి, షెడ్యూల్ కూడా ఖరారు చేయడంతో ఉత్కంఠకు తెరపడింది.


**కొత్త ఇంజినీరింగ్ సీట్లు వద్దన్న తెలంగాణ సర్కార్.. ఎందుకంటే?..** తెలంగాణ రాష్ట్రానికి కొత్తగా ఇంజినీరింగ్ సీట్లు వద్దని రాష్ట్ర ప్రభుత్వం అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ)ని కోరనుంది. ముఖ్యంగా ఇంజినీరింగ్ అంటే సీఎస్ఈ, ఐటీ అన్నట్లు పరిస్థితి మారిందని, 70 శాతం మంది ఆ కోర్సుల్లోనే చేరుతున్నారని పేర్కొంది. కోర్ బ్రాంచీలైన సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ తదితర బ్రాంచీలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఏఐసీటీఈ ఆయా కళాశాలలకు అదనపు సీట్లు, మరిన్ని సెక్షన్లు మంజూరు చేసేముందే రాష్ట్ర అవసరాలు, డిమాండ్ తదితర అంశాలను పరిగణనలోనికి తీసుకునేలా రాష్ట్ర దృక్కోణ ప్రణాళిక (పర్‌స్పెక్టివ్ ప్లాన్)ను రూపొందించి సమర్పించాలని నిర్ణయించింది. ఇంజినీరింగ్‌లో ఇప్పటికే 1.10 లక్షల సీట్లు అందుబాటులో ఉన్నప్పటికీ.. కొన్నేళ్లుగా నూరు శాతం భర్తీ కాకపోవడం వల్ల కొత్త సీట్లు అవసరం లేదన్న అభిప్రాయానికి ప్రభుత్వం వచ్చినట్టు తెలిసింది.కోర్ బ్రాంచీలను కాపాడుకోకుంటే భవిష్యత్తులో సమతుల్యత దెబ్బతింటుందని ప్రభుత్వం ఆందోళన చెందుతోంది. ఈ క్రమంలోనే ఇంజినీరింగ్ కళాశాలలుగా మారుతున్న పాలిటెక్నిక్ కళాశాలల్లోనూ కోర్ బ్రాంచీలను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది.

# విద్యార్థులకు తీపికబురు..

## ఇకపై ఏడాదికి 2 సార్లు సప్లిమెంటరీ పరీక్షలు

**సాధారణంగా ఏదైనా పరీక్షలో తప్పితే ఏడాదికి ఒక్కసారే నిర్వహిస్తారు. జూన్ లేదా జులైలో మాత్రమే ఈ పరీక్షలు జరుగుతాయి. దీంతో ఏడాదంతా వేచి ఉండి ఈ పరీక్షలురాసేవారు. ఇకపై దీనికి చెక్ పెట్టేందుకు విద్యాశాఖ ముందుకొచ్చింది..**

**హైదరాబాద్, డిసెంబర్ 13:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాలిటెక్నిక్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. అదేంటంటే..




ప్రతి సంవత్సరం పరీక్షల్లో ఉత్తీర్ణత పొందని విద్యార్థుల కోసం నిర్వహించే సప్లిమెంటరీ పరీక్షలను ఇకపై రెండు సార్లు నిర్వహించాలని నిర్ణయించింది. ఏదైనా సబ్జెక్టులో తప్పితే ఏడాది వరకు వేచి ఉండకూడదన్న అభిప్రాయంతో సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ విధానం ఈ ఏడాది నుంచే రాష్ట్రంలోని అన్ని కాలేజీల్లో అమలులోకి రానుంది. దీంతో ఇకనుంచి సెమిస్టర్ పరీక్షల్లో ఏదైనా ఒక సబ్జెక్టులో తప్పినా.. వెంటనే ఆ సబ్జెక్ట్ పరీక్షలు రాసి పాసయ్యేందుకు వీలవుతుంది. అంటే.. ఏడాది వరకు వేచి చూడాల్సిన అవసరం లేదన్నమాట. కాగా గత ఏడాది వరకు జూన్ నెలలో మాత్రమే సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించేవారు. ఇక నుంచి జూన్‌తో పాటు డిసెంబరు లేదా జనవరిలోనూ సప్లిమెంటరీ పరీక్షలు జరుపుతారు. ఈ ఏడాదికి డిసెంబర్ 30వ తేదీ నుంచి సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయి. రాష్ట్రంలో ప్రతీ ఏటా డిప్లొమా కోర్సుల్లో దాదాపు 30 వేల మంది వరకు ప్రవేశాలు పొందుతుంటారు.

**ఇక ప్రభుత్వ బడుల్లో 'ఫేషియల్ రికగ్నైజేషన్' షురూ.. బోధన, బోధనేతర సిబ్బందికి అమలు...** తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో 'ఫేషియల్ రికగ్నైజేషన్' హాజరు అమలు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. దీనిని ప్రభుత్వ బడుల్లోని పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది అందరికీ అమలు చేసేయాలని ప్రభుత్వం భావిస్తుంది. దీనిలో భాగంగా తొలుత పెద్దపల్లి జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద అమలు చేయనుంది. ఈ మేరకు జిల్లాలోని ప్రభుత్వ, స్థానిక సంస్థలు, మోడల్ స్కూళ్లు, సాధారణ గురుకులాలు, కేజీబీవీలు, యూఆర్ఎస్ పాఠశాలల్లో అమలు చేసేలా డీఈవోలు చర్యలు తీసుకోవాలని సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికారి ఆదేశాలు జారీ చేశారు.

## నీట్ పీజీ 2025 పరీక్ష తేదీ వచ్చేసిందోచ్.. ఇంటర్న్‌షిప్ గడువు తేదీ ఇదే

**హైదరాబాద్, డిసెంబర్ 13:** దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతిష్టాత్మక మెడికల్ విద్యా సంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు నిర్వహించే నీట్ పీజీ పరీక్ష 2025 తేదీని నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రకటించింది. వచ్చే ఏడాది జూన్ 15వ తేదీన నీట్ పీజీ 2025 పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు నేషనల్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు తన ప్రకటనలో పేర్కొంది. ఆ పరీక్షకు




హాజరుకావాలనుకునే వారు వచ్చే ఏడాది జులై 31వ తేదీ నాటికి ఇంటర్న్‌షిప్ పూర్తి చేయాల్సి ఉంటుందని ఎన్‌బీఈ స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా సుమారు 52 వేల పీజీ సీట్లు ఉన్నాయి. వీటి కోసం సుమారు 2 లక్షల మంది ఎంబీబీఎస్ విద్యార్థులు పోటీపడుతున్నారు. మరోవైపు మెడికల్ విద్యా సంస్థల్లో జడలు విప్పుకొన్ని విలయతాండవం చేస్తున్న ర్యాగింగ్ భూతాన్ని అరికట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, 2021లో జారీ చేసిన నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని దేశంలోని అన్ని వైద్య కళాశాలలను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆదేశించింది.

# అల్లు అర్జున్ అరెస్ట్‌పై స్పందించిన జగన్..

**అల్లు అర్జున్ అరెస్ట్ పై సినీ సెలబ్రెటీలతో పాటూ రాజకీయనాయకులు కూడా స్పందిస్తున్నారు. అల్లు అర్జున్ అరెస్ట్ ను ఖండిస్తున్నారు.**

సినీ నటుడు అల్లు అర్జున్ కు ఊహించని షాక్ తగిలింది. సంధ్య థియేటర్ లో పుష్ప సినిమా ప్రీమియాస్ సందర్భముగా జరిగిన తొక్కిసలాట లో ఓ మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అల్లు అర్జున్ పై కేసు నమోదు చేశారు పోలీసులు. తాజగా ఆయనను అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశ పెట్టారు. నాంపల్లి కోర్టు అల్లు అర్జున్ కు 14 రోజులు రిమాండ్ విధించింది. అలాగే హైకోర్టులో అల్లు అర్జున్ వేసిన క్వాష్ పిటీషన్ ను న్యాయస్థానం కొట్టేసింది. దాంతో అల్లు అర్జున్ ను చంచల్ గూడ జైలుకు తరలించారు పోలీసులు. అల్లు అర్జున్ అరెస్ట్ పై సినీ సెలబ్రెటీలు, రాజకీయ నాయకులూ స్పందిస్తున్నారు. తాజాగా ఏపీ మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి కూడా స్పందించారు. అల్లు అర్జున్ అరెస్ట్ పై జగన్ ఖండించారు. హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం వల్ల ఆ కుటుంబానికి జరిగిన నష్టం ఎవ్వరూ తీర్చలేనిది. అదే సమయంలో దీనిపై అల్లు అర్జున్ తన విచారాన్ని వ్యక్తంచేసి, ఆ కుటుంబానికి అండగా ఉంటానంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించారు. అయితే ఈ ఘటనకు నేరుగా అతడ్ని బాధ్యుడ్ని చేయడం ఎంతవరకు సమంజసం? తొక్కిసలాట ఘటనలో తన ప్రమేయం లేకపోయినా అర్జున్‌పై క్రిమినల్ కేసులు బనాయించి, అరెస్టు చేయడం సమ్మతంకాదు. అల్లు అర్జున్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను అని జగన్ అన్నారు. ఈ మేరకు ఆయన ఓ ట్వీట్ చేశారు. ఇరు



వాదనలు విన్న న్యాయస్థానం అల్లు అర్జున్ కు 14 రోజులు రిమాండ్ విధించింది. ఇక హైకోర్టులో క్వాష్ పిటీషన్ వేశారు అల్లు అర్జున్. దాని పై కూడా హైకోర్టులో విచారణ జరిగింది. కానీ హైకోర్టులోనూ అల్లు అర్జున్ కు షాక్ తగిలింది. క్వాష్ పిటీషన్ ను క్యాన్సిల్ చేసింది కోర్టు. అల్లు అర్జున్ కు 14 రోజులు రిమాండ్ విధించింది న్యాయస్థానం. దాంతో అల్లు అర్జున్ చంచల్‌గూడ జైలుకు తరలించారు పోలీసులు. హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం వల్ల ఆ కుటుంబానికి జరిగిన నష్టం ఎవ్వరూ తీర్చలేనిది. అదే సమయంలో దీనిపై ఏalluarjun తన విచారాన్ని వ్యక్తంచేసి, ఆ కుటుంబానికి అండగా ఉంటానంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించారు.

సూర్య



# ఈశ్వర్ జన్మదిన సందర్భంగా అన్నదానం

**పామిడి డిసెంబర్ 13 సూర్య న్యూస్** పట్టణంలో పెన్నా నది ఒడ్డున ఉన్నటువంటి షిరిడి సాయిబాబా దేవాలయము నందు శుక్రవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం




కుమారుడు మండల ఇన్చార్జి ఈశ్వర్ జన్మదినం సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకుడు బోయ శేఖర్ మాల ధరించిన స్వాములందరికీ అన్నదానం చేశారు బోయ శేఖర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ యువ నాయకుడు జన్మదినం సందర్భంగా మాల ధరించిన స్వాములందరికీ అన్నదానం చేయాలని అనుకున్నాము గతంలోనే గుమ్మనూరు జయరాం ఎమ్మెల్యేగా గెలిస్తే అందరికీ మంచి జరుగుతుంది అనుకున్నాను తండ్రి బాటలో యువ నాయకుడు ఈశ్వర్ నడుచుకొని అందరికీ న్యాయం చేస్తున్నాడు ఇలాంటి నాయకుడు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనసారా భగవంతుని కోరుకుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి శ్రీనివాసులు రెడ్డి ,అనంపల్లి శీన ,జయరాం, లక్ష్మన్న ,నరసింహ , కుమార్ ,బి మోహన్ కృష్ణ, రాము ,రవి ,శంకర్, రామాంజనేయులు ,తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మీడియా ప్రతినిధుల పై టీడీపీ నాయకులు దాడి

**నీటి సంఘాల ఎన్నికలలో ఘర్షణ వాతావరణం**

**పోలీస్ స్టేషన్లో కడప ఎంపీ అవినాష్ రెడ్డి నిరసన, అరెస్ట్,విడుదల**

**వేముల డిసెంబర్13 సూర్య న్యూస్:** మండల కేంద్రమైన వేముల తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం నీటి సంఘాలు ఎన్నికలు జరుగుతున్న సమయంలో



కొంతమంది టీడీపీ నాయకులు నీటి సంఘాలు ఎన్నికలను కవరేజ్ చేయడానికి వెళ్లిన విలేకర్లపై దాడికి దిగారు, కొంతమంది విలేకరులకు గాయపడ్డారు దీంతో ఈ సంఘటనలో దాడికి పాల్పడిన టిడిపి నాయకుల పై కఠిన చర్యలు తీసుకోవాలని విలేకరులతో పాటు విలేకరుల సంఘం నాయకులు వేముల పోలీసులను డిమాండ్ చేశారు ప్రశాంతంగా జరగవలసిన నీటి సంఘాల ఎన్నికలను టిడిపి నాయకులు అడ్డుకోవడంతో పాటు దీనిన్ని చిత్రీకరిస్తున్న విలేకరులపై దాడులు పాల్పడం ఈ సంఘటనలో సాక్షి టీవీ కరస్పాండెంట్ శ్రీనివాసులు కెమెరామెన్ రాము వేముల రిపోర్టర్ రాజారెడ్డి ల పై దాడులు జరిగాయి విలేకరులపై దాడులు జరిగిన సంఘటన తెలుసుకున్న కడప ఎంపీ అవినాష్ రెడ్డి నేరుగా వేముల పోలీస్ స్టేషన్ కు వచ్చి దాడి చేసిన వారిని అరెస్ట్ చేయవలసిందిగా కోరగా, దీనితో పోలీసులు స్పందించకపోతే అక్కడికి అక్కడే, అవినాష్ రెడ్డి ధర్నాకు దిగారు, దీనితో పోలీసులు రంగ ప్రవేశం చేసి బెటాలియన్, పోలీసుల సహకారంతో ఆయనను అరెస్ట్ చేశారు అనంతరం మళ్లీ ఆయన నివాసం వద్ద ఎంపీ అవినాష్ రెడ్డి విడిచిపెట్టి వెళ్లారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ విలేకరులపై టిడిపి నేతలు దాడులు చేయడం సిగ్గుచేటు అన్నారు నీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరిగే బాధ్యత ఎన్నికల అధికారుల పైన, పోలీసుల పైన ఉందని, ఆయన అన్నారు.

**శ్రీ సాయి జూనియర్ కళాశాల శ్రీ ప్రతిభా జూనియర్ కళాశాల లలో**

# డిస్ట్రిక్ట్ మెంటల్ హెల్త్ ప్రోగ్రాం

**ఏలూరు/లింగపాలెం డిసెంబర్13 సూర్య న్యూస్** ధర్మాజీగూడెంలోని శ్రీ సాయి జూనియర్ కళాశాల, శ్రీ ప్రతిభ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ మెంటల్




ప్రోగ్రాం విశిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ కోమలి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ నేటి కాలంలో విద్యార్థులు వివిధ కారణాల వల్ల మానసిక ఒత్తిడికి గురవుతూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాంటి పరిస్థితుల్లో తగిన మానసిక ఆరోగ్యం ఎలా దక్కించుకోవాలో స్పష్టమైన అవగాహన కల్పించారు. విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా, సంతోషంగా సమతుల్యతతో జీవించడానికి అవసరమైన సూత్రాలను వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి, శ్రీ ప్రతిభ కళాశాలల డైరెక్టర్ కోసూరి సుజాత కుమారి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విలేకరులపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**- మండల ఏపీయూడబ్ల్యూజే డిమాండ్**

**హొళగుంద డిసెంబర్ 13 సూర్య న్యూస్:** ఈ మధ్యకాలంలో విలేకరులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించాలని మండల ఏపీయూడబ్ల్యూజే నాయకులు శుక్రవారం మండలంలోని లింగంపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభలో తహసిల్దారు కె.సతిష్ కు



వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మండల ఏపీయూ డబ్ల్యూజే నాయ కులు నాగప్ప వీరుపాక్షి రవికాంత్ తదితరులు మాట్లాడు తూ కడప జిల్లా, పులివెందుల నియోజకవర్గంలో వేముల మండలంలో నీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి కవరేజ్ కోసం వెళ్ళిన సాక్షి కరస్పాండెంట్, కెమెరామెన్, దినపత్రిక విలేకరులపై దాడులకు పాల్పడడమే కాకుండా వారి కెమెరాను, సెల్ ఫోన్లను సైతం లాక్కొని వారిపై దాడులకు పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే హైదరాబాదులోని జలపల్లి నందు టీవీ9 విలేకరిపై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేయడంతో పాటు తీవ్రంగా గాయపరిచిన కేసులో సినీ నటుడు మోహన్ బాబుని సైతం కఠినంగా శిక్షించి ఆయనపై క్రిమినల్ కేసులు బనాయించాలని కోరారు. అలాగే మునుముందు సమాజంలో రాజ్యాంగబద్ధంగా ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న మీడియాపై వరుస దాడులను ఖండిస్తూ మీడియాపై జరుగుతున్న దాడులకు చట్టపరంగా శిక్షలు వేయటంతో పాటు కఠినమైన చట్టాలు తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టు నాయకులు మహేష్ గౌడ్ ,ముదస్సర్,తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రమణ్య స్వామి షష్టి మహోత్సవాలు సందర్భంగా కబడ్డీ పోటీలు

**కబడ్డీ పోటీ విజేతలకు 15,000 వేలు రూపాయలు నగదు అందజేత**

**విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు**

**తూర్పుగోదావరి/ గోకవరం డిశంబర్ 13 సూర్య న్యూస్:** ప్రతిభ ఉన్న క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడం







జరుగుతుందని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. దేవీపట్నం మండలం ఫజిల్లాబాద్‌లో గ్రామంలో సుబ్రమణ్య స్వామి షష్టి మహోత్సవాల సందర్భంగా గురువారం రాత్రి నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఫైనల్ పోటీలను తిలకించి, విజేతలకు 15,000 వేలు రూపాయలు నగదును అందజేశారు. ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ వల్లిసుబ్రమణ్య స్వామి మహిమలు, చాలా గొప్పవని, షష్టి మహోత్సవాలు చాలా అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగిందన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. విద్య, వైద్య, ఆర్థికపరంగా ఎంతోమందికి సహాయ,సహకారాలు అందించడం జరిగిందన్నారు. కుల మతాలకతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోకవరం గ్రామ పెద్ద దాసరి తమ్మన్న దొర, రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథ శర్మ, కట్టా కళ్యాణ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా మంగరాజు, గోకవరం మండలం బీజేపీ కన్వీనర్ సత్తి వెంకట రెడ్డి, గ్రామస్తులు శివాజీ, బుల్లయ్య, వీరబాబు, విష్ణు, దీవెశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలకు సర్వం సిద్ధం

**సాగునీటి సంఘాల ఎన్నికలలో ఏకగ్రీవం దిశగా ప్రయత్నిస్తాం**

**- ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్**

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 13 సూర్య న్యూస్:** నేడు జరగబోయే సాగునీటి సంఘాల ఎన్నికలకు ఇప్పటికే కసరత్తు తో అధికారులు సర్వం సిద్ధం చేశారు. సాగునీటి సంఘాల




ఎన్నికల్లో అన్ని ఏకగ్రీవం చేసేందుకై నియోజకవర్గ మొత్తం మీద ప్రయత్నిస్తున్నట్లు ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం కేంద్రంలో ఆయన విలేకరులతో సమావే శాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 10 ఏళ్ళుగా వైసిపి ప్రభుత్వం సాగునీటి సంఘాలను నిర్వీర్యం చేసిందని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయిన సంఘటనలు అనేకంగా ఉన్నాయని అన్నారు. ఆలూరు నియోజకవర్గం లో వేదవతి ప్రాజెక్టు ఎంతో అవసరమని దీనిపై ముఖ్యమంత్రి నేతృత్వంలో నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో కర్నూలు కలెక్టర్ రంజిత్ భాష వేదవతి ప్రాజెక్టు అవసరం, మరియు వాటి లక్ష్యాల గురించి వివరించటం ఎంతో అభినందనీయమని ఆయన కృషి ఎనలేనిదన్నారు. అలాగే ఇల్లు నిర్మాణం కోసం ఇళ్ల స్థలం ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం ఇల్లు నిర్మించేందుకు నిధులను మంజూరు చేస్తుందని, త్వరలోనే చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం ద్వారా అన్ని వర్గాలకు సమూల న్యాయం చేకూరేలా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి బిజెపి నాయకులు వెంకట్రాముడు, టిడిపి కన్వీనర్ అశోక్, నాయకులు రామ్నాథ్ యాదవ్, సాలీ సాహెబ్, గిరి మల్లేష్ గౌడ్, సురేంద్ర, కిష్టప్ప, నేమ్కల్ రవి, రాము యాదవ్ తిమ్మయ్య ఈరన్న గుండన్న కొమ్మురాజు మసాలా జగన్ తదితరులు పాల్గొన్నారు

## పత్రిక విలేకరులపై దాడులు చేయడం ఆపాలని ధర్నా

**పులివెందుల డిసెంబర్13 సూర్య న్యూస్:** వేముల మండల కేంద్రమైన శుక్రవారం ఉదయం జరిగిన విలేకరులపై దాడిని ఖండిస్తూ, పులివెందుల పట్నంలోని విలేఖరులు




ధర్నా నిర్వహించారు అనంతరం ఇంచార్జ్ ఆర్డిఓ చెన్నైకు వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా విలేకరులు మాట్లాడుతూ పత్రిక విలేకరుల పై దాడి చేయడం చాలా దారుణం అన్నారు. విలేకరులు పక్షపాతం లేకుండా అందరి వార్తలు ప్రచురణ చేస్తానని అలాంటి విలేకరులపై కచ్చకట్టి దాడుచేయడం, సమంజసం, కాదన్నారు న్యాయవ్యవస్థ( కోర్టు),కూడా ఎన్నోసార్లు విలేకరులపై దాడులు చేస్తే కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, అధికారులు చెప్పినప్పటికీ వారు చూసి చూడనట్లు వివరిస్తున్నారని అందువల్ల పదేపదే విలేకరుల పై దాడులు జరుగుతున్నాయి, అన్నారు విలేకరులపై దాడులు చేస్తే ఎవరిని సహించేది లేదని విలేకరులు, అన్నారు ఈ కార్యక్రమంలో పులివెందుల పట్నంలోని అన్ని పత్రిక విలేకరులు పాల్గొన్నారు.

## జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు**

**కృష్ణా బ్యూరో చల్లపల్లి డిసెంబర్ 13సూర్య న్యూస్ :** 25వ మహాసభలు జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక




గుంటూరు బాపనయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 15 16 17 తేదీలలో సిపిఎం కృష్ణాజిల్లా 25వ మహాసభలు చల్లపల్లి లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 15వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు చల్లపల్లిలోని అమరవీరుల స్థూపం నుండి సెంటర్ వరకు భారీ ప్రజా ప్రదర్శన జరుగుతుందని, సాయంత్రం నాలుగు గంటలకు ఏటీఎం సెంటర్ వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించ నున్నట్లు తెలిపారు. దివి తాలూకా ప్రాంతంలో చల్లపల్లి జమీందారుకు వ్యతిరేకంగా జరిగిన భూ పోరాటాలలో అమరులైన 41 మంది అమరవీరుల జ్ఞాపకార్థం ఆయా గ్రామాల నుండి అమరుల ప్రభలు, కళారూపాలతొ ప్రదర్శనగా పార్టీ శ్రేణులు పాల్గొంటారని తెలిపారు. ఈ బహిరంగ సభలో ముఖ్య అతిథులుగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు ఎస్. పుణ్యవతి, రాష్ట్ర కమిటీ సభ్యులు వై వెంకటేశ్వరరావు, హరిబాబులు పాల్గొని ప్రసంగిస్తారని వివరించారు. 16,17 తేదీలలో స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే 200 మంది అతిథులతో సభ జరుగుతుందని తెలిపారు. ఈ సభలో గత జిల్లా మహాసభల నుండి ఇప్పటివరకు సిపిఎం పార్టీ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన పలు ప్రజా పోరాటాల పై సమీక్ష నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రజల పక్షాన చేయాల్సిన ఉద్యమాల రూపకల్పన చేయనున్నట్లు వివరించారు. ఈ మహాసభలను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు వేలాదిగా తరలివచ్చి మహాసభలను విజయవంతం చేయాలని నరసింహారావు కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు, మండల పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు, మహమ్మద్ కరీముల్లా పాల్గొన్నారు.

## వైసిపి నేత సతీష్ రెడ్డి హౌస్ అరెస్ట్

**వేంపల్లి డిసెంబర్ 13 సూర్య న్యూస్:** పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సతీష్ కుమార్ రెడ్డి,నీ శుక్రవారం ఉదయం హౌస్ అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే పులివెందుల నియోజకవర్గం లో సాగునీటి



ఎన్నికల విషయంలో గొడవలు జరుగుతున్న నేపథ్యంలో, పోలీసులు, అప్రమత్తమయ్యారు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలు జరగకుండా, ఇందులో భాగంగా ఆయనను ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా, పోలీసులు నోటీసులు అందజేశారు.

# పతనమైన టమాటా ధర..దెబ్బకి ఠా...!

**రోడ్డెక్కి ఆందోళన చేస్తున్న టమాటా రైతులు...కేజీ ఎంతో తెల్సా..!**

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 13 సూర్య న్యూస్:** మొన్నటివరకు పై చూపులు చూసిన టమాటా ధర ఒక్కసారిగా దారుణంగా పతనమైంది. ఏకంగా కిలో టమాటా ఒక్క రూపాయికి పడిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఎక్కడో.. ఏంటో.. ఇప్పుడు తెలుసుకుందాం... నిన్న మొన్నటి వరకూ టమాటా ఓ మోత మోగించింది. కొనాలంటేనే భయపడేలా చేసింది. సెంచరీ కొట్టి టమాటా సామాన్యులకు సవాల్ విసిరింది. ఆ తర్వాత.. చాలారోజుల వరకూ అరవై రూపాయలు.. కొద్దిరోజుల నుంచి నలభై రూపాయలు పలుకుతోంది. అయితే.. మారుతున్న మార్కెట్ పరిస్థితులతో టమాటా రేటు చిన్నగా దిగొచ్చింది. కొంతకాలంగా హెచ్చుతగ్గులతో నడుస్తున్న టమాటా ధర.. ఇప్పుడు ఒక్కసారిగా పతనమయింది. ఎంతలా అంటే.. ఊహించని రేంజ్‌లో పడిపోయింది. కిలో వంద రూపాయల వరకూ పలికిన టమాటా.. ఇప్పుడు ఒక్కరూపాయికి చేరుకోవడం టమాటా రైతులకు షాకిస్తోంది.కర్నూలు జిల్లా పత్తికొండ మార్కెట్లో టమాటా ధర కుప్పకూలి ఒక్క రూపాయికి పడిపోయింది. కిలో టమాటా రూపాయి పలకడంతోపాటు



రైతులు కన్నీళ్లు పెట్టుకున్నారు. తెచ్చిన పంటను కొనడానికి కూడా ఎవరూ ముందుకు రాకపోవడంతో తెచ్చిన టమాటాలను రోడ్డు పక్కన పారబోసి రోడ్డుపై ఆందోళన చేపట్టారు. అయితే.. పలు ప్రాంతాల నుంచి భారీగా టమాటా దిగుబడి వస్తుండటమే రేటు పడిపోవడానికి కారణమంటున్నారు స్థానిక రైతులు. సరుకు ఎక్కువ ఉండడంతో మార్కెట్‌లో టమాటా కొనేవారు లేకుండా పోయారని చెప్తున్నారు. ప్రధానంగా.. సెప్టెంబర్ నుంచి నవంబర్ వరకూ పంట దిగుబడి తక్కువగా ఉండడంతో టమాటా ధర ఎక్కువగా ఉంటుందంటున్నారు వ్యాపారులు.. అదే సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి కూడా దిగుమతులు తక్కువగా వస్తుంటాయని తెలిపారు. కానీ.. డిసెంబర్ నుంచి టమాటా పంట చేతికి వస్తుండడంతో.. అన్ని మార్కెట్‌లలో రాశులు పోసి రైతులు విక్రయించేందుకు సిద్ధమవుతుండడంతో టమాటా ధర తక్కువగా ఉంటుందని గుర్తు చేస్తున్నారు. మొత్తంగా.. పతనమవుతున్న టమాటా ధర.. రైతులకు కన్నీళ్ళు మిగుల్చుతోంది.

సూర్య



## రైతులకు అండగా నెల్లూరు జిల్లాలో...

# వైయస్ఆర్‌సీపీ నేతలు పోరుబాట

**అన్నదాతల సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ వరకూ రైతులతో కలిసి వైయస్ఆర్‌సీపీ నాయకులు ర్యాలీ**

**ర్యాలీలో పాల్గొన్న పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు ,మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యేలు , వైయస్ఆర్ సీపీ నేతలు,కార్యకర్తలు**

**నెల్లూరు డిసెంబర్ 13 సూర్య న్యూస్** చంద్రబాబు సర్కార్ మోసాలపై అన్నదాతల నిరసనకు వైఎస్ఆర్సిపి బాసటగా నిలుస్తుంది అని నెల్లూరు జిల్లా పరిశీలకుల మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు.సమస్యను పరిష్కరించాలంటూ కలెక్టర్లకు డిమాండ్ పత్రాలు అందజేశారు. సూపర్ సిక్స్ హామీలులో చెప్పినట్టుగా పెట్టుబడి సాయంగా రైతులకు 20,000 చొప్పున వెంటనే అందించాలి డిమాండ్ చేసారు.ధాన్యానికి కనీస మద్దతు ధర ఇవ్వాల్సిందే అని కోరారు. దళారీ వ్యవస్థను నిర్మూలించి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చెయ్యాలన్నారు. ఉచిత పంటల బీమా పథకాన్ని పునరుద్దించాలని చెప్పారు.గ్రామస్థాయిలో రైతులకు తోడుగా నిలిచిన ఆర్ బి కే సెంటర్లను నిర్వీర్యం చేశారు అని మంది పడ్డారు,మద్దతు కరువైన అన్నదాత కన్నీరు పెడుతున్నారు.. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిందని క్రమం తప్పకుండా ఏటా రైతులకు రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం అందజేసిన దాన్ని చెప్పారు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అన్ని రకాలుగా సేవలను అందించి నా ఘనత వైఎస్ఆర్ సీపీకే దక్కుతుందని తెలిపారు అయితే కూటమి





ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికే ఆరు నెలలు గడిచిన అన్నదాత సుఖీభవ పథకం అమలు పూసే ఎత్తలేదని మండిపడ్డారు ఉచిత పంటల భీమాకు మంగళం పాడిందని ఎద్దేవా చేశారు. దీంతో చిన్న, సన్నకారు రైతులు అప్పటినుంచి రవి సాగు చేపట్టాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు. రబీ సీజన్లో అన్నదాత సుఖీభవ పథకం కింద నగదు సాయం అందజేస్తుందని రైతులు ఆశించారు అయితే ఈ ఊసే ఎత్తకపోవడంతో రైతులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని నాయకులు తెలిపారు. ఎన్నికల సమయంలో అన్నదాత సుఖీభవ పథకం కింద 20,000 సాయం అందజేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు ఆ ఊసే ఎత్తకపోవడంతో రైతులకు దగా చేశారని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. రైతులను ఆదుకోవాల్సిన కూటమి ప్రభుత్వం నేడు విస్మరించడం పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ డిమాండ్ చేశారు...ఈ కార్యక్రమంలో ఏడు నియోజకవర్గాల మాజీ ఎమ్మెల్యేలు, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి బుర్ర మధుసూదన్ యాదవ్, అబ్దుల్ కలీల్, జడ్పీ చైర్మన్ ఆనం విజయ్ కుమార్,ఎమ్మెల్సీలు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నందిపాడులో భూ రీ సర్వే సదస్సు

**భూ రీ సర్వే కార్యక్రమాల ద్వారా భూ సమస్యలు పరిష్కారం**

**గ్రామ రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలన్న తహశీల్దార్ వై నాగరాజు**

**దుత్తలూరు డిసెంబర్ 13 సూర్య న్యూస్** మండలం లో నందిపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ సచివాలయం నందు శుక్రవారం గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించడం



జరిగింది.ఈ సందర్భంగా రైతులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని భూములకు సంబంధించిన అర్జీలను స్థానిక తహశీల్దార్ వై నాగరాజు కు అందజే శారు. ఈ మేరకు తహశీల్దార్ వారు మాట్లాడుతూ, భూమి యొక్క సమస్యలను పరిష్కరించుకోవడం కోసము ఈ రోజున భూ రీ సర్వే కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఇచ్చిన ఆదేశాలు మేరకు షెడ్యూల్ ప్రకారం మండల పరిధిలోని అన్ని పంచా యతీల్లోనూ భూ సమస్యలు పరిష్కారం కోసం గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే ఆయా పంచాయతీల్లోని రైతులు భూ రీ సర్వే కార్యక్రమాల్లో పాల్గొని మీ భూములకు సంబంధించిన సమస్యల్ని తెలియపరచి, పరిష్కరించుకోవాలని తెలియజేశారు. ప్రస్తుతం ఈరోజు రైతుల నుంచి వచ్చిన అర్జీలు స్వీకరించటం జరిగిందని అన్నారు. అనంతరం 17వ తేదీ నందిపాడు గ్రామ సచివాలయం (అయ్యనపల్లి) లో భూ రీ సర్వే సదస్సు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుల్లకాయల హజరత్తమ్మ, రెడ్లదిన్నె సర్పంచ్ ఉండేల నాగమ్మ, ఎంపిటిసి కొసినపోగు ఎస్తేరమ్మ, ఆర్డీవో, మరియు రెవెన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను భయభ్రాంతులకు గురి చేస్తున్న

# మెప్మా అధికారులు..!

**కృష్ణా బ్యూరో డిసెంబర్ 13 సూర్య న్యూస్ :** పెడన పట్టణం 21వ వార్డులో డ్వాక్రా మహిళలకి మేం చెప్పినట్టు వినకపోతే మీకు ప్రభుత్వ పథకాలు ఏమీ రావని పెడన మెప్మా టిఎంసి భోగేశ్వరరావు మహిళలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని డ్వాక్రా మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ది 23 /11 /2024వ తేదీన మెప్మా అధికారులు ఎస్ ఎల్ ఎఫ్ సమావేశము ఈసీలు , ఓబిలు డ్వాక్రా మహిళల సమక్షంలో ఈ సమావేశం ఏర్పాటు చేశారు . ఆ సమావేశంలో ఈసీలు, ఓబీలు, మహిళలని మెప్మా




అధికారులు మీరే మీ ఆర్ పి.ని ఎన్నుకోవాలని తెలియపరచగా వారందరూ పాత ఆర్పి అనురాధాని ఆర్పీగా ఎన్నుకున్నారు. ఆమె ఆర్పి గా లేకపోతే మా గ్రూపులు మా ఎస్ ఎల్ ఎఫ్ ను రద్దు చేస్తామని తెలపగా వారి అందరి మాటలను అంగీకరించి మెప్మా అధికారులు ఆర్పీగా అను రాదా అని నియమించి తీర్మానం చేసి అధికార పూర్వకంగా సంతకాలు చేశారు.కానీ మరుసటి రోజు నుండి టిఎంసి భోగేశ్వర రావు కొత్త ఆర్పిని వార్డులోకి పంపించి లీడర్లను బెదిరించడం మొదలుపెట్టాడు. ఎమ్మెల్యే ఆఫీస్ నుండి కొత్త ఆర్పిని ఏర్పాటు చేశారని చెప్పటం కొత్త ఆర్పి వరలక్ష్మి లీడర్లతో చెప్పటం మొదలుపెట్టారు. ఈ విషయం మీద ఈసి, ఓబీలు పాత ఆర్పి అనురాధాని తీసుకొని ఎమ్మెల్యే గారిని కలిసి విషయం తెలుపగా నేను ఎవరిని నియమించలేదు ఈ విషయం నాకు తెలియదని ఎమ్మెల్యే మహిళలకు తెలిపారు. ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లి తెలియజేశారని టీఎంసీ భోగేశ్వరరావు డ్వాక్రా గ్రూపు లీడర్లకి ఫోన్ చేసి మీకు ప్రభుత్వ పథకాలు ఏమిరావు అంటూ బెదిరించడం మొదలుపెట్టాడు. వార్డులోని సంఘాలను రద్దు చేసే ఆలోచనలో ఉన్నారు మహిళలు. కానీ ఈసీలు, ఓబీలు తీర్మానాన్ని వ్యతిరేకించి చేస్తున్న టిఎంసి భోగేశ్వరావుపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మరియు మెప్మా ఉన్నతాధికారులని మహిళలు కోరుతున్నారు.

# మచిలీపట్నంలో గర్జించిన వైసిపి

**నిరసన ప్రదర్శన జిల్లా అధికారులకు వినతి పత్రం అందజేత...జిల్లా నుండి తరలి వచ్చిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు**


**కృష్ణా బ్యూరో మచిలీపట్నం డిసెంబర్ 13 సూర్య న్యూస్ :**



వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు కృష్ణా జిల్లా మచిలీపట్నం లో శుక్రవారం వైసీపీ నాయకులు కార్యకర్తలు గర్జించారు. మచిలీపట్నం జిల్లా కలెక్టరేట్ ధర్నా చౌక్ లో నిర్వహించిన వైసీపీ పోరుబాట కార్యక్రమంలో అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ పెడన వైసిపి ఇంచార్జ్ ఉప్పాల రమేష్ (రాము) లతో పాటు వైసిపి నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ ఇన్చార్జిలు పాల్గొనగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ నియోజకవర్గాల నుండి తరలివచ్చిన వైసిపి నాయకులు కార్యకర్తలు నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ రైతులు ఎదుర్కొన్న



సమస్యలను ఈ సందర్భంగా తెలియజేయడంతో పాటు రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తుంది.అని చెప్పిన కూటమి ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదని విమర్శించారు. గత ప్రభుత్వం రైతుల నుండి ధాన్యాన్ని ప్రతి గింజ రైతుల నుండి కొనుగోలు చేస్తే కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకుంటామని ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లోపే డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తామని తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు కానీ నేడు రైతులను పట్టించుకునే నాథుడే లేదని విమర్శించారు ధాన్యాన్ని 24 గంటల్లో కొనుగోలు చేస్తామని ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆరోపించారు అనంతరం మచిలీపట్నం ధర్నా చౌక్ నుండి ప్రదర్శనగా వైసిపి నాయకులు కార్యకర్తలు కలెక్టరేట్కు బయలుదేరగా పోలీసులు అడ్డుకున్నారు



ప్రతినిధులు మాత్రమే వెళ్లాలని అందరూ వెళ్లడానికి వీలులేదని అడ్డుకోవడంతో వైసిపి నాయకులు కార్యకర్తలు పోలీసుల మధ్య కొద్దిసేపు వాగ్వివాదం చోటుచేసుకుంది తరువాత మాజీ ఎమ్మెల్యేలను నియోజకవర్గాల ఇన్చార్జిలను వినతి పత్రం జిల్లా అధికారులకు అందించడానికి అనుమతి పోలీసులు ఇచ్చారు అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ పెడన వైసిపి ఇంచార్జ్ ఉప్పల రాము లతోపాటు మరికొంతమందిని పోలీసులు అనుమతి ఇవ్వగా వారు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా అధికారులకు అందించారు. ఈ సందర్భంగా మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## జర్నలిస్టులపై జరిగిన దాడిని ఖండించిన ఆంధ్రప్రదేశ్

# వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కన్వీనర్

**మచిలీపట్నం డిసెంబర్ 13 సూర్య న్యూస్ :** పులివెందుల నియోజవర్గం వేముల మండలంలో నీటి సంఘాల ఎన్నికల కవరేజ్ కి వెళ్ళిన సాక్షి మీడియా ప్రతినిధులపై



కొంతమంది వ్యక్తులు దాడి చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా కన్వీనర్ చలమలశెట్టి రమేష్ బాబు తీవ్రంగా ఖండించారు. కార్యక్రమం కవరేజీకి వెళ్ళిన సాక్షి ప్రతినిధులు శ్రీనివాసులు, రాము, రాజారెడ్డిలపై మూకుమ్మడిగా దాడి చేసి గాయ పర్చడం దుర్మార్గమన్నారు. అలాగే ఇటీవల తెలంగాణలో టీవీ9 రిపోర్టర్ పై సినిమా నటుడు మోహన్ బాబు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు పట్ల ఆయా ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని కోరారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ%శీ% స్పందించని పక్షంలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో దాడులకు గురైన జర్నలిస్టుల తరఫున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## జనసేన ఆధ్వర్యంలో విద్యార్థులకు

# నోటుబుక్స్, పెన్నులు,పెన్సిల్లు పంపిణి

**హొళగుంద డిసెంబర్ 13 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక ఇందిరానగర్ (ఎస్సి) కాలనీలో ఉన్న ఎంపీపీ ఎస్ డబ్ల్యూ పాఠశాలలో విద్యార్థులకు జనసేన నాయకులు నోటుబుక్స్,పెన్నులు,పెన్సిళ్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా



పాఠశాలలోని ఉపాధ్యాయులు కొంతమంది విద్యార్థులకు విద్యనభ్యసించటం కోసం ఆర్థికంగా వారు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, అలాంటి విద్యార్థులకు దాతలు కాస్త సహాయ సహకారాలను అందించాలని వారు కోరారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కోరిన కోర్కెల మేరకు స్పందించిన మండల జనసేన నాయకులు హెచ్. రాజశేఖర్ ,హెచ్. వెంకటేష్,తదితరులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు తమ వంతు సాయంగా వారికి నోటుబుక్కులు, పెన్నులు, పెన్సిళ్లను అందజేశారు. దీంతో పాఠశాలలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు సైతం యువకులు ముందుకు వచ్చి ఇలాంటి సహాయ సహకారాలను చేయటం వల్ల ఎంతోమంది విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపినట్లు అవుతుందని, ఇలాంటి సహకారాలు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చేయాలని వారికి విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్

# పోటీలలో రాణించండి

**గుడ్ షెఫర్డ్ స్కూల్ కరస్పాండెంట్ ఏసుదాసు.**







**కర్నూలు స్పోర్ట్స్ డిసెంబర్ 13సూర్య న్యూస్** డిసెంబర్ 14వ తేదీ నుంచి 15 వరకు అనంతపురం పట్టణం లో జరగనున్న 7 వ రాష్ట్ర స్థాయి సీనియర్ మహిళా షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొనే కర్నూలు జిల్లా మహిళా జట్టుకు శుక్రవారం రోజు పట్టణంలోని గుడ్ షెఫర్డ్ పాఠశాల క్రీడా ఆవరణలో ఆ పాఠశాల కరస్పాండెంట్ ఏసుదాసు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జట్టుకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ జాతీయస్థాయి పోటీలలో కూడా రాణించాలని ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహిత్సానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర షూటింగ్ బాల్ ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు , జిల్లా కార్యదర్శి నాగరాజ్, అసోసియేషన్ సభ్యులు మధుసూదన్, సురేష్ కుమార్, సుభాన్ భాష, కిరణ్ కుమార్, ఉపేంద్ర ,అమృత తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఘనసన్మానం

**చల్లపల్లి డిసెంబర్ 13సూర్య న్యూస్ :** చల్లపల్లి ఎన్టీఆర్ పార్కు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక స్టార్ ఎలక్ట్రికల్ స్కూటర్స్ షోరూమ్ లో ఉపాధ్యాయులకు సన్మాన





కార్యక్రమం జరిగింది. ఇటీవల పదవీవిరమణ చేసిన అడపా గురవయ్య, తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎన్నికైన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు కైతేపల్లి దాస్ లను ఘనంగా సన్మానించారు. చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు, ఎస్ఐ పి.ఎస్వి.సుబ్రహ్మణ్యంలు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. విశ్రాంత ఈవోఆర్డీ దాసి సీతారామరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, డీఆర్వో సీసీ తూము వెంకటేశ్వరరావు, కార్యదర్శి పి.విమాధవేంద్రరావు, ప్రముకులు అడపా రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, నిడమానూరి దిలీప్ కుమార్, జొన్నకూటి వాసుదేవరావు, మోర్ల శివ, గుత్తికొండ వంశీకృష్ణ, ఉప్పల సాంబశివరావు, షోరూమ్ నిర్వాహకులు అనుముకొండ పూర్ణచంద్రశేఖరరావు తదితరులు పాల్గొని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న సి బెళగల్ తహసిల్దార్.. టి శ్రీనివాస్ రెడ్డి

**సి బెళగల్ డిసెంబర్ 13 సూర్య న్యూస్** మండలంలోని గుండ్రేవుల గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆర్ మాధవి అధ్యక్షతన ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సుకు ముఖ్యఅతిథిగా మండల తహసిల్దార్ టి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు . ఈ సదస్సులో గ్రామ ప్రజల నుండి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. అందులో మొత్తం 18 దరఖాస్తులు రాగా జాయింట్ ఎల్పీ నెంబర్ సమస్య గల దరఖాస్తులు 11,



భూమి విస్తీర్ణంలో వ్యత్యాసాలు గల సమస్యల దరఖాస్తులు 5 రాగా, మా భూములు వారసత్వ మని రాకుండా ఇనాం భూముల దరఖాస్తులు 2 వచ్చాయని తెలిపారు. వీటిని త్వరలో పరిశీలించి పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు, గ్రామ రెవెన్యూ అధికారి రామ్మోహన్ రెడ్డి, గ్రామ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, చాంద్ గోపాల్ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

### డాక్టర్ అడ్డాల సేవలు...
# స్ఫూర్తిదాయకం

**సత్య దంత వైద్యశాల 26వ వార్షికోత్సవం**

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 13సూర్య న్యూస్** గత 26 ఏళ్లుగా గ్రామాలు, పాఠశాలల్లో ఉచిత వైద్య శిబిరాలు,అవగాహన సమావేశాలు నిర్వహిస్తూ పేద, మధ్యతరగతి వర్గాలకు సేవ చేస్తున్న డాక్టర్ అడ్డాల. సత్యనారాయణ ఎందరికో స్ఫూర్తిదాయకమని



రమణయ్యపేట మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్య పేటలో సత్య దంత వైద్యశాల 26వ వార్షికోత్సవం పురస్కరించుకుని డాక్టర్ అడ్డాల. సత్యనారాయణ ను అడబాల ప్రభృతులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ స్వచ్ఛంద సంస్థ ఉచిత వైద్య శిబిరం నిర్వహించినా తాను ఉన్నానంటూ ముందుకు వచ్చి ప్రోత్సహించే గొప్ప వ్యక్తి డాక్టర్ అడ్డాల అని అన్నారు. విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సామాజిక కార్యకర్తగా, వైద్యునిగా పేదలకు సేవ చేస్తున్న డాక్టర్ అడ్డాల ఆదర్శనీయుడని అన్నారు. డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ దంత వైద్యం ఖరీదుతో కూడుకున్నదని అయినా తాను సామాన్యులకు అందుబాటు ధరలో వైద్య సేవలు అందిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉంగరాల వెంకటేశ్వరరావు, డాక్టర్ శిరీష, ఎస్.నగేష్, చింతపల్లి సుబ్బారావు, రాజా, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యమానికి సిద్ధమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి
# శానిటేషన్ సిబ్బంది

**మచిలీపట్నం డిసెంబర్ 13 సూర్య న్యూస్ :** మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రి శానిటేషన్ సిబ్బంది మరోసారి ఉద్యమానికి సిద్ధమవుతున్నారు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్




వర్కర్స్ యూనియన్ మచిలీపట్నం వారి ఆధ్వర్యంలో 2021 నుండి 2024 డిసెంబర్ వరకు శానిటేషన్ వర్కర్స్ కి గత నాలుగు సంవత్సరాల నుండి పీఎఫ్ మరియు ఈఎస్ఐ కట్టని కారణంగా కార్మికులు తీవ్ర అన్యాయానికి గురయ్యారు.ఈ నేపథ్యంలో శానిటేషన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం నల్ల బ్యాడ్జీలను ధరించి కొద్దిసేపు ఆసుపత్రి ఎదుట నిరసన తెలిపారు. అలాగే ఈ నెల 17వ తేదీ వరకు వివిధ పద్ధతులలో నిరసన వ్యక్తం చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించే దిశగా యాజమాన్యం ఆలోచించని పక్షంలో ఈ నెల 17 నుండి నిరవధిక సమ్మెకు దిగనున్నట్లు వారు తెలిపారు.

### శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ
# నూతన రథం ప్రారంభం



**సింహాద్రిపురం డిసెంబర్ 13 సూర్య న్యూస్:** కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం లోనీ సింహాద్రిపురం మండలం సింహాద్రిపురం గ్రామంలో కొలువైన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ నూతన రథం ప్రారంభ కార్యక్రమం లో స్వామివారి పంచామృత అభిషేకం, అష్టోత్తర శతనామావళి,గణపతి,నారాయణ,నవగ్రహ,వాస్తు హోమాలు ఆలయ ప్రధాన అర్చకులు డీ. హరి ప్రసాద్ శర్మ వేద పండితులు డీ.పవన్ కుమార్ శర్మ గారి ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు విక్రయించడం జరిగింది.

### మినిమమ్ వేజెస్ బోర్డ్ ' మెంబర్‌గా
# యారం పిచ్చిరెడ్డి

**జీఓ జారీచేసిన తెలంగాణ కార్మికశాఖ**

**బూర్గంపాడు డిసెంబర్ 13 సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర కనీసవేతనాల సలహా మండలి (మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డ్) సభ్యుడిగా సారపాక ఐటీసీ పేపర్






పరిశ్రమలోని ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ యారం పిచ్చిరెడ్డి గురువారం నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కార్మికశాఖ కార్యదర్శి సంజయ్ కుమార్ జీఓ నెం.21 జారీచేశారు. గత మార్చిలో రాష్ట్ర కనీసవేతనాల సలహా మండలి అధ్యక్షుడిగా ఐఎన్టీయూసీ నేత జనక్ ప్రసాద్ ను నియమించిన ప్రభుత్వం, తాజాగా గురువారం 12మంది సభ్యుల ను నియమించింది. కార్మికసంఘాల నుంచి ఐదుగురు, పరిశ్రమవర్గాల నుంచి ఐదుగురు, స్వతంత్ర సభ్యులు ఇద్దరిని నియమించారు. రాష్ట్రంలో పారిశ్రామిక, వాణిజ్య సంస్థల్లో పనిచేసే లక్షలమంది కార్మికుల ప్రయోజనాల కోసం పనిచేసే 'రాష్ట్ర కనీసవేతనాల సలహా మండలి' జనక్ ప్రసాద్ అధ్యక్షతన మరో పన్నెండు మంది సభ్యులతో రానున్న రెండేళ్లపాటు కొనసాగుతుందని ప్రభుత్వం పేర్కొంది. ఈ బోర్డ్ సభ్యులుగా కార్మిక సంఘాలకు చెందిన ప్రతినిధులుగా సారపాక ఐటీసీ (ఐఎన్టీయూసీ) నుంచి యారం పిచ్చిరెడ్డి, నియమితులయ్యారు. ప్రస్తుతం యారం పిచ్చిరెడ్డి సారపాక ఐటీసీ ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి కొనసాగుతున్నారు తెలంగాణ రాష్ట్రస్థాయిలోని కనీసవేతనాల సలహా మండలి సభ్యుడి హోదాలో ప్రాతినిధ్యం వహించడం పట్ల ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం వెంకటేశ్వర్ రెడ్డి. ఐటీసీ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు గోనె రామారావు, కార్యవర్గ సభ్యులు పర్మినెంట్ కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు హర్షం ప్రకటిస్తూ అభినందించారు.

## రైతులకు అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ

**చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో భారీగా బయలుదేరిన వైసిపి నాయకులు**

**పామిడి డిసెంబర్ 13 సూర్య న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కలెక్టరేట్లో ముట్టడి రైతుల కోసం ధర్నా నిర్వహించాలని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల



మేరకు శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ దగ్గర ర్యాలీ నిర్వహించడం చేస్తున్నందున సందర్భంగా పామిడి పట్టణం మండలం నుండి చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి వందలాదిమంది ర్యాలీకి బయలుదేరారు అనంతరం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్తిరిమల చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎవరు సమస్య పట్టించుకోకుండా రైతుల కోసం ఎన్నో పథకాలు తెచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అయితే జగన్మోహన్ రెడ్డి రైతుల కోసం ఏమాత్రం ఎక్కడ ఆలోచించకుండా పరిపాలన చేసేవాడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కేవలం మూడు నెలలు అయిపోయిన రైతులపై ఏమాత్రం ఇంతవరకు పట్టించుకోకుండా ఉండడమే గాక మరల ప్రజలకు భారం వేసేందుకు కరెంటు బిల్లులు పెంచి ప్రజలపై భారం పడుతున్న ఈ కూటమి ప్రభుత్వం మాత్రం ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడకుండా ఇష్టారాజ్యగవరిస్తుంది ఏది ఏమైనా రైతులు ప్రజలు బాగుపడాలంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే బాగుపడ్డారు కానీ అధికారం పోయిన తర్వాత రైతుల గురించి ఏమాత్రం ఆలోచించే నాయకుడే లేకుండా పోయారు రైతుల కోసం అండగా వైయస్సార్ గలం నేటి నుంచి మొదలైనది రైతుల కోసం ఎక్కడికైనా వెనకాడమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### భూ సమస్యల పరిష్కార వేదికయే
# రెవెన్యూ గ్రామ సదస్సులు

**ప్రత్యేకాధికారి డిప్యూటీ డైరెక్టర్ ఎల్ .రజిని**

**మరియు దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామీ**

**పాడేరు డిసెంబర్ 13సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఏంటో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన రెవెన్యూ గ్రామ సదస్సులు గ్రామాల్లో నెలకొన్న భూముల సమస్యలను



పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుంది , భూ సమస్యల పరిష్కార వేదికయే రెవిన్యూ సదస్సులనీ ఈ సందర్భంగా స్పెషల్ అఫీసర్ డిప్యూటీ డైరెక్టర్ ఎల్. రజిని అన్నారు ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతు... గ్రామాల్లో నెలకొన్న భూముల సమస్యలను పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు .ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో రైతులు తమ భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చని ప్రజలు రెవెన్యూ సదస్సులకు హాజరై తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆమె అన్నారు. సర్పంచ్ పాండురంగ స్వామి మాట్లాడుతూ.... ఈ సదస్సులో రాష్ట్ర ప్రభుత్వాం నిర్వహిస్తున్న ఈ గ్రామా రెవెన్యూ సదస్సులను వినిగించుకోవాలని అయన అన్నారు. ఈ కార్ర్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సీహెచ్ భూపతి పడల్, విఆర్వో శ్రీనువాస్ పడల్ , ఎంపీటీసీ మల్లిఖార్జున రావు, వీఎస్ కరుణ కుమారి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ గిరీష్ దొర, సచివాలయం సిబ్బంది, టీడీపీ నాయకులు శిహెచ్ గోపాలం, సమారెడ్డిఆనంద్ ,సహదేవ్ ,గ్రామ ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

### విశాఖపట్నం జీవీఎంసీ కార్పొరేటర్ కౌన్సిల్ మెంబర్
# కాకి. గోవిందా రెడ్డి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

**సచివలయ ఉద్యోగులకు క్షమాపణ చెప్పాలి**

**సచివాలయ ఉద్యోగుల సంఘం నేతలు**

**పాడేరు డిసెంబర్ 13సూర్య న్యూస్:** విశాఖపట్నం జీవీఎంసీ కార్పొరేటర్ కౌన్సిల్ మెంబర్ కాకి. గోవిందా రెడ్డి గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగుల యొక్క ఆత్మ గౌరవానికి భంగం



వాటిల్లెవిదంగా చేసిన అనుచిత వ్యాఖ్యలను పత్రిక ముఖంగా ఖండిస్తూ మరియు ఉద్యోగులకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తు అల్లూరి సీతారామరాజు జిల్లా సచివాలయం ఉద్యోగుల సంఘం నేతలు పాడేరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఆందోళన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖపట్నం జీవీఎంసీ కార్పొరేటర్ కౌన్సిల్ మెంబెర్ కాకి. గోవిందా రెడ్డి గ్రామ వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ యొక్క ఆత్మ గౌరవానికి భంగం వాటిల్లెవిదంగా చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలనీ, దీన్ని ఖండిస్తూ ఖండిస్తున్నామని పత్రిక ముఖంగా భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఆ అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఉద్యోగులంతా నల్ల రిబ్బన్లు బ్యాడ్జ్ ధరించి నిరసన తెలిపారు .ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు లకే. నానిపాత్రుడు, సంఘ సభ్యులు, లకే సత్యనారాయణ, వల్లేసి చిన్ని, రంజిత్, నాగరాజు, మనోహర్, మాధవి, నూకరత్నం,శ్రీలేఖ తో పాటు గ్రామ సచివాలయ హెల్త్ సెక్రటరీ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మీకోసంలో 57 వినతులు స్వీకరణ

**పాడేరు డిసెంబరు 13సూర్య న్యూస్:** సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 57 ఫిర్యాదులు అందాయి. ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్, డి. ఆర్. ఓ కె. పద్మలత, ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి వి.ఎస్. ప్రభాకరరావు వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు. పాడేరు మండలం




గుత్తులపుట్టు పంచాయతీ, జి. కొత్తూరు గ్రామానికి చెందిన ఆర్.వసంత ఇల్లు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. జి.మాడుగుల మండల కేంద్రం కె. జి. మాడుగుల గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మించాలని గ్రామస్తులు కోరారు. జి.మాడుగుల మండల వంజరి పంచాయతీ బలియపేట గ్రామానికి చెందిన పాంగి గౌరి రేషన్ కార్డు, ఒంటరి మహిళా పింఛను మంజూరు చేయాలని కోరారు. ముంచంగిపుట్టు మండలం బంగారు మెట్ట పంచాయతీ రావిడిపుట్టు గ్రామస్తులు జి.దామోదరం, కె. కేశవరావు, కె. సురేష్ బి.టి. రోడ్డు, బ్రిడ్జి నిర్మించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అనంతగిరి మండలం లుంగపర్తి పంచాయతీ వనుకొండ గ్రామంలో ఎంపిపి పాఠశాలకు భవనం నిర్మించాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ బాషా, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, గురుకులం ప్రిన్సిపాల్ మూర్తి, ఎల్ డి ఎం మాతునాయుడు, సిపి ఓ ఎస్ ఎస్ ఆర్ పట్నాయక్, డి ఎస్ డి ఓ రోహిణి తదితరులు పాల్గొన్నారు.


# రెవెన్యూ సమస్యలు పరిష్కారాని రెవెన్యూ యంత్రాంగం

**ఐటిడి ఏ పి.ఓ. వి. అభిషేక్**

**పాడేరు డిసెంబర్ 13సూర్య న్యూస్ :** భూ సమస్యల పరిష్కార వెదికే గ్రామ రెవిన్యూ సదస్సు లని ఐ టి డి ఏ పి ఓ వి అభిషేక్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ యంత్రాంగం మీ వద్దకే వచ్చి పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తోందన్నారు.80 శాతం భూ సమస్యలే గ్రీవెన్సుకు వస్తున్నాయన్నారు. పాడేరు ఐటిడి ఏ కు తాహసీల్దార్ కార్యాలయాలకు వెళ్లకుండా మీ వద్దకే వచ్చి అర్జీలు తీసుకుని పరిష్కరిస్తారని అన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూ సమస్యలు పరిష్కరించే అధికారం ఏజెన్సీలో సబ్ కలెక్టర్కు అధికారం ఉందన్నారు. సబ్కలెక్టర్ తీర్పు లో న్యాయం జరగలేదనుకుంటే ఐటిడి ఏ పి. ఓకు అప్పీలు చేసుకోవచ్చన్నారు. అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ఏజెన్సీ జడ్జి కలెక్టర్ జిల్లా కలెక్టర్, అడిషనల్ జడ్జి ఐటిడి ఏ పి. ఓ, సబ్ జడ్జిగా సబ్ కలెక్టర్కు రెవెనూ భూ సమస్యలు పరిష్కరించడానిక అధికారాలు ఉన్నాయని పేర్కొన్నారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని




తహసిల్దార్ చదివి వినిపించారు. రెవెన్యూ సదస్సులో 93 అర్జీలను స్వీకరించడం జరిగిందని వెల్లడించారు. రెవెన్యూ సదస్సు లో స్వీకరించిన అర్జీలు గుడివాడ కాలనీకి చెందిన గూడెపు కొండబాబు, కొత్త పాడేరుకు చెందిన అల్లంగి కృష్ణారావు, సుంద్రుపుట్టు కాలనీ వాసి డి.పి. అన్నపూర్ణ మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసారు. లోచలిపుట్టు కాలనీకి చెందిన చెట్టి లోకేశ్వరరావు, ఎం.సూరిబాబు ఈ పాస్ బుక్ కోసం అర్జీని అందజేసారు.గుడివాడ కాలనీ కి చెందిన గంగపూజారి శివ కుమార్ భూ ఆక్రమణలపై ఫిర్యాదు



చేశారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేకాధికారి డి. ఆర్. డి. ఏ .పి.డి.వి.మురళి, సర్వే సహాయ సంచాలకులు దేవేంద్రుడు, డి. ఐ. వెంకటరావు, వైస్ ఎంపిపి గంగపూజారి శివకుమార్, పాడేరు సర్పంచ్ కె. ఉషారాణి, జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, కేంద్ర కాఫీ బోర్డు మెంబరు కురసా ఉమా మహేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శనివారం 14 డిసెంబర్, 2024

## ఘనంగా ఆంజనేయుడుకి...
# లక్ష తమల పాకుల పూజ





**ఆత్రేయపురం డిశంబర్ 13సూర్య న్యూస్** మండలం ర్యాలి గ్రామంలో వేంచేసి ఉన్న హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలోని వీరాంజనేయ స్వామి ఆలయంలో లక్ష తమలపాకులు పూజ ఘనంగా ప్రధాన అర్చకులు రఘు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో తమలపాకులపై శ్రీరామ అంటూ జపిస్తూ సింధూరంతో రాయగా వాటిని అర్చక స్వాములు లక్ష పత్రి పూజలో ఉపయోగించారు. అనంతరం హనుమంతుని ఆకారంలో సహస్ర జ్యోతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు ఫణి , శేష తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో శుక్రవారం 28 గ్రామాలలో
# రెవెన్యూ సదస్సుల నిర్వహణ

**6వ తేదీ నుండి 13 వ తేదీ వరకు మొత్తం 3543 అర్జీలు స్వీకరణ**

**కర్నూలు డిసెంబర్ 13 సూర్య న్యూస్ :** జిల్లాలో శుక్రవారం 28 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. శుక్రవారం ఆదోని రెవెన్యూ డివిజన్ లోని గోనెగండ్ల మండలం బి.అగ్రహారం గ్రామం 6, నందవరం మండలం నందవరం గ్రామం 38, ఎమ్మిగనూరు మండలం బనవాసి గ్రామం 21, కోసిగి మండలం డి.బెలగల్లు గ్రామం 24, మంత్రాలయం మండలం రామాపురం గ్రామం 1, పెద్దకడబూరు మండలం రంగాపురం గ్రామం 3, ఆదోని మండలం చిన్నహరివనం గ్రామం 12 , సంతేకుడ్లూరు గ్రామం 27, కౌతాళం మండలం నడిచగి గ్రామం 7, మేలిగనూరు గ్రామం 7, హొళగుంద మండలం లింగడహళ్లి గ్రామం 10. కర్నూలు రెవెన్యూ డివిజన్లోని ఓర్వకల్లు మండలం బ్రాహ్మణపల్లి గ్రామం 67, కల్లూరు మండలం దూపాడు గ్రామం 19, వెల్దుర్తి మండలం కలుగొట్ల గ్రామం 13, కోడుమూరు మండలం పులకుర్తి గ్రామం 23, కర్నూలు రూరల్ పసుపుల గ్రామం 10, గూడూరు మండలం జూలెకల్లు గ్రామం 3, సి.బెళగల్ మండలం గుండ్రేవుల గ్రామం 16. పత్తికొండ రెవెన్యూ డివిజన్లోని తుగ్గలి మండలం పెండేకల్లు గ్రామం 10, క్రిష్ణగిరి మండలం లక్కసాగరం గ్రామం 60, మద్దికేర మండలం మద్దికేర నార్త్ గ్రామం 15, ఆలూరు మండలం అరికెర గ్రామం 24, చిప్పగిరి మండలం బంతనహాల్ గ్రామము 11, ఆస్పరి మండలం బిలేకల్ గ్రామం 10, హాలహర్వి మండలంలోని టి.సాకిబండ గ్రామము 3, బెవినహాల్ గ్రామం 1, శ్రీధరహాల్ గ్రామం 1, దేవనకొండ మండలం కుంకనూరు గ్రామము 7 మొత్తం 28 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి 449 అర్జీలను అధికారులు స్వీకరించారు. ఇందులో ప్రభుత్వ భూములపై ఆక్రమణ/రక్షణ 2, ఇంటి పట్టాల కొరకు 2, ప్రభుత్వ భూమి కొరకు 34, వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చే వన్ టైమ్ సెటిల్మెంట్ ఫిర్యాదులు 1, నిషిద్ధ భూముల జాబితా నుండి తమ భూములు తొలగించాలనే ఫిర్యాదులు 42, రీ సర్వే గ్రీవెన్సు 46, ఇనామ్స్ గ్రీవెన్స్ 4, భూ సేకరణ ఫిర్యాదులు 2, ఆర్ఓఆర్ కేసులకు సంబంధించి 286, మార్గ వివాదాలు 1, ఇతరాలు 29 మొత్తం కలిపి 449 అర్జీలు వచ్చాయి. రెవెన్యూ సదస్సులు నిర్వహించిన 6 వ తేది 730 అర్జీలు , 9 వ తేది 227 అర్జీలు, 10 వ తేది 709 అర్జీలు, 11 వ తేది 724 అర్జీలు, 12 వ తేది 704 అర్జీలు, 13 వ తేది 449 అర్జీలు... మొత్తం ఇప్పటి వరకు 3543 అర్జీలు అధికారులు స్వీకరించడం జరిగింది.

## జనయేత్రి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు
# డాక్టర్ మునీర్ కుమారుడు పుట్టినరోజు వేడుకలు

**ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు టై,బెల్ట్,ఐడెంటి కార్డులు పంపిణీ**

**మిర్యాలగూడ టౌన్ డిసెంబర్ 13 సూర్య న్యూస్** మిర్యాలగూడ పట్టణం నందు అవంతిపురం ప్రాథమిక పాఠశాలలో జనయేత్రి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జనయేత్రి సంస్థ వ్యవస్థాపక



అధ్యక్షులు డాక్టర్ మునీర్ కుమారుడు మునీర్ షరీఫ్ యొక్క పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు టై,బెల్ట్,ఐడెంటిటీ కార్డులు పెన్స్,పెన్సిల్, ఎరేజర్,పండ్లు తన సొంత ఖర్చులతో బహుమానంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి లావూరి బాలు నాయక్ మాట్లాడుతూ డాక్టర్ మునీర్ జనయేత్రీ సంస్థ ద్వారా ఎందరో పేద ప్రజలకు ఉచిత వైద్యము చేయడం సంతోషమని, అదేవిధంగా అవంతిపురం గ్రామమును దత్తతగా తీసుకొని ఎలాంటి ఫీజు రుసుము తీసుకోకుండా పేదలకు వైద్యం చేయడం అభినందనీయమని కొనియాడారు. ఇలాగే జనయేత్రి సేవలు జిల్లా మొత్తమే గాక రాష్ట్ర,దేశం మొత్తం విస్తరించి దేశ ప్రజలకు గొప్ప సేవ చేసే భాగ్యం భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలగడప కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు,మాట్లాడుతూ డాక్టర్ మునీర్ వైద్య సేవలు, వారి యొక్క దానగుణం,కరుణ,దయ,జాలి అన్ని సలక్షణాలు కలిగి ఉండడం గొప్ప వరమనే ప్రజలకు నోట్లో నాలుకల ఉన్నాడంటే అతని యొక్క మంచితనమే తనను నడిపిస్తుందని సమాజంలో గొప్ప గుర్తింపు డాక్టర్ మునీర్ కి ఉన్నదన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింత మధు మాట్లాడుతూ మా విద్యార్థులకు మీరు టై,బెల్ట్ ఐడి కార్డ్,పెన్స్,పెనిసిల్స్ ఎరేజర్,పండ్లు,ఇవ్వడం చాలా సంతోషమని వారికి కృతజ్ఞతలు తెలుపుతూ జనయేత్రీ ఫౌండేషన్ కోసం తన సొంతంగా రాసిన పాటను వినిపించి డాక్టర్ మునీర్ కి ఉత్తమ సామాజిక సేవ పురస్కారం భారత రాష్ట్రపతిచే అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ బాలునాయక్,డా.మునీర్, కాంప్లెక్స్ ఇంచార్జ్ శ్రీనివాసరావు,చింత మధు, ఉపాధ్యాయులు డోరతి, వేణుధర్,రవీందర్ రెడ్డి,సాల్మన్,స్కావెంజర్ మణి,నాగమ్మ, జనయేత్రి ఫౌండేషన్ సలహా దారులు అహ్మద్,ప్రధాన కార్యదర్శి తాజ్ బాబా,కుటుంబ సభ్యులు మదీహ ఫాతిమా, జరీనా మేడం,మానస,అమీర్ ఆలీ,రషీద్, ద్రోణచారి, హుసేన్, మస్తాన్,షాహిర్,చరణ్,రాఘ వ,సీతారాం,కిరణ్,యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి,ప్రవీణ్,ఫెరోజ, తదితరులు పాల్గొన్నారు.

# నేడు సాగునీటి సంఘాల ఎన్నికలు

**రాయదుర్గం డిసెంబర్ 13 సూర్య న్యూస్** గుమ్మగట్ట మండల పరిధిలోని సాగునీటి సంఘాలు ఎన్నికలు శనివారం జరుగుతున్నట్లు గుమ్మగట్ట మండల తాసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు. మండల పరిధిలోని పూలకుంట, రంగసముద్రం, భూప సముద్రం, కలుగోడు, గుమ్మగట్ట,బేలోడు ఈ ఆరు గ్రామాలకు మైనర్ ఇరిగేషన్ రెండు, మైనర్ ఇరిగేషన్ 4, మొత్తం ఆరు సంఘాలకు ఎన్నికలు జరుగుతున్నాయని సాగునీటి సంఘాల ఓటర్ గుర్తింపు కార్డు ఉన్న ప్రతి ఓటరు పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని గుమ్మగట్ట తహసిల్దార్ తెలిపారు. మొత్తం 60 ప్రాదేశికనియోజకవర్గాల లోసాగునీటి సంఘాల ఎన్నికలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ సాగునీటి సంఘాల ఎన్నికల సమయంలో ఓటర్లు ఎలాంటి సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు గుమ్మగట్ట మండల ఎస్సై ఈశ్వరయ్య ఓటర్లకు తెలియజేశారు.

# అన్నదాతకు అండగా వైకాపా

**రైతు సమస్యలపై జిల్లా కేంద్రంలో వైకాపా ఆందోళన ర్యాలీ**

**హొళగుంద డిసెంబర్ 13సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు కావస్తున్న ఇంతవరకు రైతుల సమస్యలపై ఎలాంటి చలనం లేకపోవడంతో వైకాపా జాతీయ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి సూచనలు మేరకు కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున వైకాపా కార్యకర్తలు, రైతన్నలు ఆందోళన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో భాగంగా హొళగుంద నుండి వైకాపా కన్వీనర్ షఫీవుల్ల ఆధ్వర్యంలో మండల వైకాపా నాయకులు కర్నూలు జిల్లా కేంద్రంలో జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ నందు వక్తలు మాట్లాడుతూ వైకాపా హయాంలో అన్నదాతకు అండగా వైకాపా ప్రభుత్వం ఉండేదని అందులో భాగంగానే రైతు భరోసా ఇన్పుట్ సబ్సిడీ





ఇన్సూరెన్స్ రైతులకు గిట్టుబాటు ధర తదితర రైతు సంక్షేమ పథకాలు రైతులకు అందేవన్నారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తున్న రైతులకు ఎలాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టలేదని అంతేకాకుండా రైతులు ఆందోళన బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే రైతులకు మేలు జరిగేలా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం వారు జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి,మంత్రాలయం బాలనాగిరెడ్డి,పత్తికొండ సమన్వయకర్త శ్రీదేవి, ఎమ్మిగనూరు సమన్వయకర్త బుట్టా రేణుక, ఆదోని సమన్వయకర్త సాయి ప్రసాద్ రెడ్డి, డాక్టర్ మధుసూదన్, తదితర జిల్లా నాయకులను కలిసి స్థానిక సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు ఎమ్మెల్యే సోదరుడు బుసినే వెంకటేష్, దేవనకొండ కిట్టు, ఆలూరు ఎంపీపీ తనయుడు వీరేష్, అరికెర వీరేష్, ఎస్ కే. గిరి, పల్లి ఈరన్న, అంజి తదితర యువ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో
# ఆర్థిక సహాయం

**కొవ్వూరు డిసెంబర్ 13 సూర్య న్యూస్ :** దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో జియోన్ అంధుల వికలాంగుల అనాధాశ్రమంలో మంతెన గ్రూప్స్ ఛైర్మెన్ మంతెన శ్రీనివాస్ రాజు



పుట్టినరోజు వేడుకలు, ఈ సందర్భముగ బాబు అన్న టీమ్ ఆర్థిక సహకారముతో 21,000 వేల రూపాయల సహకారముతో రాజమండ్రి పట్టణంలోని జీయోన్ అందుల వికలాంగుల అనాధాశ్రమంలో ఉన్న 70 మంది పిల్లలకు నిత్యవసర వస్తువుల పంపిణీ చేయడం జరిగింది, దుప్పట్లు, టవల్స్, ఆపిల్స్, కమలా పండ్లు, అరటిపండ్లు, బిస్కెట్స్, పెన్స్, పెన్సిల్స్, హేరేజర్స్, స్కెల్స్, కొబ్బరి నూనె, సర్ఫ్ పేకెట్స్, టుత్ బ్రెష్ లు మొదలగునవి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవొక్తి చిడిపి సోషల్ సర్వీస్ ప్రతినిధులు ప్రత్తిపాటి అబెద్నెగో, కిషోర్, ప్రభాస్ లు పాల్గొన్నారు బాబు అన్న కు వారి టీమ్ సభ్యులకు అబెద్నెగో ధన్యవాదములు తెలియజేసారు.

# వైద్య సిబ్బంది పై దాడులు అరికట్టాలి

**ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య గిరిజన మహిళ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. భూలోకమ్మ**

**పాడేరు డిసెంబర్13 సూర్య న్యూస్ :** వైద్య ఆరోగ్య సిబ్బందిపై జరుగుతున్న దాడులను



తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య గిరిజన మహిళ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి.భూలోకమ్మ అన్నా రు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ .. అల్లూరి జిల్లా మారేడుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న లంకొండ ప్రభావతి మహిళా సిబ్బందిపై బుధవారం రాత్రి ఓ వ్యక్తి దాడి చేశాడని,కింద పడేసి తీవ్రంగా కొట్టడంతో మహిళా ఎంపీ హెచ్ఎకు గాయాలయ్యాయన్నారు. దీనిపై ఆమె పోలీ స్టేషన్లో ఫిర్యాదు చేసి ఉన్నారని దాడి చేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకొవలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి ఆసుపత్రిలో మహిళా సిబ్బందిపై ఇటువంటి సంఘటనలు పదేపదే జరుగుతున్నాయని వైద్య సిబ్బందికి రక్షణ లేకుండా పోయిందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించిఇటువంటి సంఘటనలు పునరవృతం కాకుండా చూడాలని వైద్య సిబ్బంది పై రక్షణ కల్పించాలని దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. ఆ మహిళలకు సంఘీభావంగానేటి నుండిఅల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య సిబ్బంది మొత్తం విధుల్లో ఉంటూ నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియజేస్తామని అన్నారు.

## విజన్ 2047 శ్వేత పత్రం విడుదల కార్యక్రమం

**తాళ్ళపూడి డిసెంబర్ 13 సూర్య న్యూస్ :** రాజమండ్రి లో విజన్ 2047 శ్వేత పత్రం విడుదల చేసే కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రచారం చేసేందుకు ప్రణాళిక శాఖ విస్తృత ఏర్పాట్లు




చేసింది దానిలో భాగంగా శ్రీ ఆనం కళాకేంద్రం లో పెద్ద స్క్రీన్ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాన్ని జయింట్ డైరెక్టర్ అప్పలకొండ పర్యవేక్షించారు. తాళ్లపూడి నుండి ఎ.యస్. ఓ జోడాల వెంకట్ పాల్గొని మాట్లాడుతూ ప్రతీ పౌరుడు స్వర్ణ ఆంధ్రా సాధనలో అందరూ బాగస్తులు అవ్వాలి అని అన్నారు. భవిష్యత్ ను ఆలోచన చేసే ధైర్యం మనకు ఉండాలి అని జో డా ల అన్నారు. ఈ కార్యక్రమం లో ఉప గణాంక అధికారులు విజయ్, సూర్యనారాయణ, శాఖా ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ ఐ టి కళాశాలలో వన్ డే వర్క్షాప్

**ప్రొద్దుటూరు డిసెంబర్ 13 సూర్య న్యూస్** కొత్త పల్లి పంచాయతీ పరిధిలో సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం న అడ్వాన్స్డ్ సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ ప్రాక్టీసెస్ అండ్ ఆర్కిటెక్టర్ అనే అంశము పై బి.టెక్ సి.ఎస్.ఈ విద్యార్థులకు సి.ఎస్.ఈ డిపార్టుమెంట్ ఐ.ఎస్.టి.ఈ స్టూడెంట్ చాప్టర్ కింద సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ సీమెన్స్ టెక్నాలజీ మరియు సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగళూరు ఏ. యుగంధర్ రెడ్డి చే




ఒకరోజు వర్క్షాప్ నిర్వహించబడినది అని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. వర్క్షాప్ లో భాగంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ సర్వీస్ డిస్కవరీ, లోడ్ బ్యాలెన్సింగ్, ఏపీఐ గేట్వే, ఫాల్ట్ టాలరెన్స్ మరియు డిస్ట్రిబ్యూషన్లో ఉపయోగపడే స్ప్రింగ్ బూట్తో మైక్రోసర్వీసెస్ ఆర్కిటెక్టర్లను వంటి ఆధునిక అనువర్తనాల్లో డిజైన్ నమూనాల గురించి కూడా ఆయన వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి మాట్లాడుతూ అధునాతన సాఫ్ట్వేర్ డెవలప్ మెంట్ ఆర్కిటెక్టర్ పాత్ర మరియు సాఫ్ట్వేర్ పరిశ్రమలలో వాటి ప్రాముఖ్యత గురించి స్ఫూర్తిదాయకమైన కీలకోపన్యాసం చేశారు. సి. ఎస్.ఈ హెచ్. ఓడి డా.వై సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ వర్క్షాప్ వలన డిజైన్ నమూనాలను ఉపయోగించి మాడ్యులర్, పునర్వినియోగపరచదగిన మరియు పరీక్షించదగిన కోడ్ను ఎలా రూపొందించాలి మరియు అమలు చేయాలి కంటెయినరైజేషన్ యొక్క భావనలను మరియు సాంప్రదాయ వర్చువలైజేషన్ కంటే దాని ప్రయోజనాలను వివరించడానికి ఉపయోగపడుతుందని అన్నారు చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి. వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డిలు విద్యార్థులు వర్క్షాప్ సద్వినియోగము చేసుకోవాలని అన్నారు. కార్యక్రమములో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ .ఏ. వెంకటేశ్వర రెడ్డి, కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.వి.సుబ్బారెడ్డి, అధ్యాపకులు సునీల్, డాక్టర్ రామసుబ్బారెడ్డి అధ్యాపకులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రామాల సుస్థిరావృద్ధి లక్ష్యాలపై శిక్షణ

**సి బెళగల్ డిసెంబర్ 13 సూర్య న్యూస్** మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులకు,సర్పంచులకు, ఎంపిటిసి లకు, పంచాయతీ సెక్రెటరీ, అగ్రికల్చర్ అధికారులకు, ఏఎన్ఎం లకు గ్రామాల సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో రాణెమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పంచాయతీ రిసార్స్ సెంటర్ కర్నూల్ నుండి గిద్దేశ్వర్లు పాల్గొన్నారు. మండల పంచాయతీరాజ్ ఏఇ ప్రకాష్ మాట్లాడుతూ. చైల్డ్ ఫ్రెండ్లీ, ఉమెన్ ఫ్రెండ్లీ,మహిళా సాధికారత, సామాజిక న్యాయం,టైట్ గ్రాంట్లు,అన్ టైడ్ గ్రాంట్లు





15 ఫైనాన్స్ ,మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లోని ఇంకుడు గుంతలు ఫోరం పండ్లు 100 రోజుల పని దినాల గురించి, మరుగుదొడ్ల ఆవశ్యకత,బహిరంగ మలవిసర్జన నిర్మూలన,మొదలగు విషయాలపై మండల స్థాయి అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాణెమ్మ, సూపర్డెంట్ శ్రీనివాసులు, ఏపీఎం రామన్న,అగ్రికల్చర్ ఏవో మల్లేష్ కుమార్, ఎంఈఓ జ్యోతి, వెలుగు సిబ్బంది, మండల స్థాయి అధికారులు, మండలంలోని గ్రామాల నుండి సర్పంచులు,ఎంపిటిసిలు పంచాయతి కార్యదర్శులు,ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

**ఆచారాలను వ్యవహారాలను కాపాడుకోవాలి...డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**

**శిరివెళ్ళ డిసెంబర్ 13సూర్య న్యూస్** మన పూర్వీకులు ఏర్పాటు చేసిన ఆచార వ్యవహారాలను కాపాడుకోవాలని, అందులో ఆరోగ్య సూత్రాలు న్నాయని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు.







తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, శిరివెళ్ళ మండలం, వెంకటాపురం గ్రామంలో వెలసిన శివాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారం కుంకుమార్చన కార్యక్రమాంతో ముగిశాయి. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం మహాభారతం భగవద్గీతలపై ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్ చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలి చేసిన భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. స్థానిక అర్చకులు పలుకూరు కిరణ్ కుమార్ శర్మ భక్తులందరిచే సశాస్త్రీయంగా కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహింప చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు గాదె ఎలిగొండా రెడ్డి, స్థానిక సర్పంచ్ కందుల మల్లీశ్వరి, వెంకటలక్ష్మి, రాజేశ్వరి, నర్సమ్మ, సరస్వతమ్మతో పాటు స్థానిక భక్త సమాజం పాల్గొన్నారు.

## మహానందీశ్వరుడి హుండీ ఆదాయం

# రూ.59.49 లక్షలు

ఆలయ ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డి

**మహానంది డిసెంబర్ 13సూర్య న్యూస్ :** మహానంది దేవస్థానంలో కానుకల హుండీ లెక్కింపు ద్వారా రూ.59,49,355 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో



ఎన్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ఈవో మాట్లాడుతూ.. ప్రధాన ఆలయాల్లో భక్తులు 43 రోజులపాటు సమర్పించిన, హుండీ కానుకలను ఆలయ ప్రాంగణంలోని, అభిషేక మండపంలో సిబ్బందితో లెక్కించామన్నారు. స్వామి, అమ్మవారి ఆలయాలలోని హుండీలతోపాటు ఉభయ దేవాలయాల ఉండి లెక్కింపు నిర్వహించగా మహానంది దేవస్థానానికి రూ.59,49,355 లక్షలు వచ్చిందన్నారు. ఆలయాల ద్వారా రూ.57,94,430 వేలు అన్న ప్రసాదం హుండీ ద్వారా రూ. 1,26,829వేలు గోసంరక్షణ ద్వారా రూ.28,096వేలు, వచ్చినట్లు ఈవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డివిజన్ ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ హరిచంద్ర రెడ్డి ,దేవస్థాన ఏఈవో మధు, పర్యవేక్షకులు, ఇన్స్పెక్టర్లు,ఆలయ అర్చకులు, సిబ్బంది, ఏజెన్సీ వర్కర్స్, శ్రీ బాలాజీ సేవా ట్రస్ట్,తిరుమల బాలాజీ సేవా సమితి,భ్రమరాంబిక సేవా సమితి సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

## కక్ష దారులు లోక్ అదాలత్ ను

# సద్వినియం చేసుకోవాలి

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 13 సూర్య న్యూస్** జగ్గయ్యపేట ఇరు వర్గాలు రాజీ పడటం వలన ఇద్దరూ గెలుస్తారని సమయం వృధా కాకుండా ఉంటుందని ప్రిన్సిపల్ జ్యుడీషియల్



ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కొరుకొప్పుల శ్రావణి, అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ మైలభక్తుల శోభారాణి అన్నారు. మండల లీగల్ సర్వీస్ వారి ఆధ్వర్యంలో రేపు (శనివారం) జరిగే లోక్ అదాలత్ కార్యక్రమంపై న్యాయవా దులతో పట్టణంలోని కోర్టులో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లా కోర్టు వారి ఆధ్వర్యంలో ప్రతి వంద రోజులకు జరిగే లోక్ అదాలతో కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. కేసులో రాజీ పడటం వలన ఇద్దరు స్నేహపూర్వకంగా కలిసి ఉంటారని అన్నారు. కోర్టులో కేసు వలన తీర్పు వచ్చేంతవరకు ఉంటే ఒక్కరే గెలుస్తారని. అదే రాజి అయితే ఇద్దరూ గెలుస్తారని అన్నారు. మధ్యవర్తుల ద్వారా కేసును రాజీ పడే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు. ఒకరిపై ఒకరు పోటీ తత్వంతో కోర్టు చుట్టూ తిరిగితే సమయం వృధా అవ్వటమే వృధా కాకుండా ఆర్థికంగా నష్టపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ దామాల సంతోష్, అసిస్టెంట్ గవర్నమెంట్ న్యాయవాది టి ఎల్ నరసింహారావు, న్యాయవాదులు కే శ్రీనివాసరావు, బూడిద నరసింహారావు, పి జగ్జీవన్ రావ్, బొడ్డు శ్రీధర్, మాతంగి నరేష్, జుజ్జువరపు అశోక్, మహంతి, పల్లపు రవికుమార్, కరిశ రత్నబాబు, అంకమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షణ


# ఐటీడీఏ పీవో వి. అభిషేక్ ఆదేశం



**పాడేరు డిసెంబర్ 13సూర్య న్యూస్:** ఐటీడీఏ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి ఆశ్రమ పాఠశాలను పర్యవేక్షించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి .అభిషేక్ ఆదేశించారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి వివిధ పాఠశాలల ను పర్యవేక్షించి విద్యార్థుల స్టడీ హావర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమాండ్ కంట్రోల్ రూం నుండి విద్యార్థుల స్టడీ హావర్ ను పరిశీలించాలని గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఎల్ రజిని ఆదేశించారు.

# పాత్రికేయులపై దాడి అమానుషం

**మంత్రాలయం డిసెంబర్13 సూర్య న్యూస్** సాగునీటి సంఘాల ఎన్నికల కవరేజ్ కోసం వెళ్లిన సాక్షి పాత్రికేయులపై కూటమి ప్రభుత్వ నాయకులు దాడి చేయడం అమానుషమని సీనియర్



పాత్రికేయులు వడ్డే మాధవ్ రానోజి ఆరోపించారు. శుక్రవారం వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందుల నియోజవర్గం వేముల మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికల కవరేజ్ కోసం సాక్షి టీవీ కరస్పాండెంట్ శ్రీనివాసులు కెమెరామెన్ రాము సాక్షి పత్రిక పాత్రికేయుడు రాజారెడ్డి పై కూటమి నాయకులు భౌతిక దాడులకు పాల్పడడం జరిగిందన్నారు. న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన పాత్రికేయులపై దాడులకు పూనుకోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న పాత్రికేయులపై దాడులకు పూనుకోవడం సరికాదన్నారు. భౌతిక దాడులకు పూనుకోవడమే కాకుండా సెల్ ఫోన్లు కెమెరాలు పగలగొట్టడం దారుణం అన్నారు ఏదైనా సమస్య ఉంటే ఆరోపణలు ఇలా దాడి చేయడం తగదన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో పత్రిక స్వేచ్ఛను హరిస్తున్నారని విమర్శించారు. విచక్షణ దాడులు చేపడితే చూస్తూ ఊరుకోమన్నారు. దాడులకు పాల్పడిన కూటమి నేతలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాలు ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తాసిల్దార్ ఎస్ రవికి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఆందోళనలో పాత్రికేయులు లక్ష్మయ్య శెట్టి, గురుస్వామి, వీరశేఖర్ శెట్టి, గాబ్రెల్, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ శిక్షణ అవకాశాన్ని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోండి

**పెద్దవడుగూరు డిసెంబర్ 13 సూర్య న్యూస్:** మండలంలోని విద్యార్థినీలకు ఎం.పీ.హెచ్ నర్సింగ్ శిక్షణ పొందిన విద్యార్థినీలు పెద్దవడుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు



ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ శ్రీనివాస్ బాబు తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి పై చదువులకు వెళ్లలేని ఆర్థిక స్తోమత లేని కారణంగా విద్యార్థినీలు ఈ నర్సింగ్ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఇతర సెంటర్లలో నర్సింగ్ శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కావున ఆసక్తి ఉన్న విద్యార్థినీలు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ నర్సింగ్ శిక్షణ తీసుకోవడం వల్ల ఉపాధి ఉద్యోగ అవకాశాలు పెంపొందించుకోవచ్చని డాక్టర్ శ్రీనివాసు బాబు తెలియజేశారు.జ

# ఒప్పంద ఉద్యోగుల సమస్యను పవన్ కళ్యాణ్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

## ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 13 సూర్య న్యూస్** మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయం నందు గత రెండు రోజుల నుండి ప్రజల సమస్యల ప్రత్యేక సత్వర పరిష్కార వేదిక జనసేన జనవాణి కార్యక్రమం నందు పాల్గొంటున్న ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను శుక్రవారం ఏపీ %వీూనాూ(వీ%) ఒప్పంద ఉద్యోగులు కలిసి ది 05.12. నాడు తెలంగాణ హై కోర్టు వారు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం జిఓ నెం : 1207 ను రద్దు చేయడం జరిగిందని , దీని ద్వారా 2002 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో %ఙూజ% ద్వారా ఎంపిక కాబడిన దాదాపు



1200 మంది %వీూనాూ(వీ%) ఒప్పంద ఉద్యోగుల భవితవ్యం ఆందోళనలో పడిందని, గత 22 సంవత్సరముల నుండి వైద్య శాఖలో ఒప్పంద ఉద్యోగం చేస్తున్న వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఉదయభాను వైద్య శాఖలోని ఒప్పంద ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి సమస్యను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ద్వారా కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వీలైనంత త్వరగా ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.

## ఈనెల 15న మాలల మహా గర్జనను

# విజయవంతం చేయండి

- మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది పిలుపు

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 13 సూర్య న్యూస్:** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈనెల 15న గుంటూరు నల్లపాడు రోడ్డులోనే హౌసింగ్ బోర్డ్ కాలనీలో నిర్వహించే మాలల మహా



గర్జన సభను విజయవంతం చేయాలని మాల మహానాడు కర్నూలు జిల్లా అధ్యక్షులు మహానంది పిలుపునిచ్చారు. ఆలూరు నియోజకవర్గం కేంద్రంలో స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు కేంద్ర ప్రభుత్వము ఎస్సీ వర్గీకరణ ఆలోచనను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు గతంలో సుప్రీంకోర్టు వర్గీకరణ చెల్లదని తీర్పునిచ్చిందన్నారు వర్గీకరణ చట్టబద్ధత లేదన్నారు మాలలకు నష్టం కలిగే ఎస్సీ వర్గీకరణ అంగీకరించేది లేదని ఆయన స్పష్టం చేశారు మాలలు అధిక సంఖ్యలో పాల్గొని మహాగర్జనను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు లక్ష్మీనారాయణ, భరత్, పరమేష్,వెంకటేష్, మల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను...

# సద్వినియోగం చేసుకోవాలి

**మహానంది డిసెంబర్ 13 సూర్య న్యూస్:** రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ పి .రమాదేవి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం





గాజులపల్లి గ్రామంలోని సచివాలయం 1లో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ..రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రైతులు సమర్పించిన అర్జీలను ఆన్లైన్లో నమోదు చేస్తామని తెలిపారు. రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రైతులు తమ సమస్యలను అర్జీల రూపంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ కామేశ్వర్ రెడ్డి, టీడీపి నాయకులు మహేశ్వర్ రెడ్డి, శశికళ కొండారెడ్డి, శ్రీశైలం దేవస్థానం మాజీ ధర్మకర్త రవి స్వామి, మండల సర్వేయర్ రఫీ, వీఆర్వో జేజి బాబు, వెటర్నరీ వైద్యులు డాక్టర్ శివానంద్, తలారి కాషాన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు అమలు చేయడంలో

# కూటమి ప్రభుత్వం విఫలం

డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్13 సూర్య న్యూస్** అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పూర్తయిన రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేని కూటమి ప్రభుత్వం రైతులను మోసం చేసింది



నందిగామ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన రావు వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ వై యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేస్తూ పెట్టుబడి సాయం ఇవ్వక పోవడం మరియు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమంలో జిల్లా నాయకుల తో కలసి పాల్గొన్న ఉమ్మడి కృష్ణాజిల్లా శాసన మండలి సభ్యులు డాక్టర్ మొండితో అరుణ్ కుమార్ నందిగామ మాజీ శాసనసభ్యులు మొండితోక జగన్మోహన్ రావు ఈ నిరసన కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులు జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, మొండితోక జగన్మోహన్ రావు ను మరియు ఇతర నాయకులను అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లకు తరలించడం జరిగింది. మరో బృందం నాయకులతో కలిసి ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ కలెక్టరేట్లో వినతి పత్రాన్ని అందించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 6నెలలు పూర్తయిన రైతులకు ఇచ్చిన హామీలు ఒకటి కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు.అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన ఈ తెలుగుదేశం ప్రభుత్వం పై వ్యతిరేకత తారాస్థాయికి చేరుకుందని అన్నారు.పోలీసులతో నిరసనలను అడ్డుకున్నంత మాత్రాన పోరాటం ఆగదని అన్నారు.గత మా ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అన్ని రకాల, విత్తనాలు ఎరువులు సరఫరా చేశామని, ప్రతి సంవత్సరం రైతు భరోసాను రైతులు ఖాతాలో వేయడం జరిగిందని అన్నారు. పంట నష్ట పరిహారం కూడా తొరితగతిన రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని అన్నారు. కానీ ఈ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన రైతుబంధు పథకం కింద ప్రతి ఒక్క రైతుకు 20వేల రూపాయలు నగదును రైతులకు ఇస్తామని చెప్పి. ఇవ్వకుండా రైతులను నిలువునా మోసం చేశారని అన్నారు.ధాన్యం కొనుగోలులో కూడా ఈ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## తాళ్లపూడిలో హల్ చల్ చేసిన పొడపాము

**తాళ్ళపూడి డిసెంబర్ 13 సూర్య న్యూస్ :** మండలం లో సూరయ్యపేటలో కాటిక రేకుల పొడపాము గురువారం హల్ చల్ చేసింది కూలీలు ఓ రైతు వరి పొలంలో వరికోత కోస్తుండగా ఎనిమిది అడుగుల కాటిక రేకుల పొడ పాము




ప్రత్యేక్షమైంది దీంతో భయభ్రాంతులకు గురైన అక్కడున్న మహిళ కూలీలు పరుగులు పెట్టారు అక్కడున్న కొంతమంది వెంటనే పామును హతమార్చారు భారీ పామును చూడటంతో వారంత భయాందోళలకు లోనయ్యారు.

# గర్జించిన కావలి వైసిపి నాయకులు


### రైతుకు 20,000 పెట్టుబడి సాయం ఇస్తామన్న కూటమి ప్రభుత్వం...గెలిచాక మోసం చేశారంటూ కదం తొక్కిన రైతన్నలు

### నిరసన ప్రదర్శన.. జిల్లా అధికారులకు వినతి పత్రం అందజేత...జిల్లా నుండి తరలి వచ్చిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు

**నెల్లూరు డిసెంబర్ 13 సూర్య న్యూస్ :** వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు నెల్లూరు జిల్లా లోని 7 నియోజకవర్గాల మాజీ ఎమ్మెల్యేలు శు



క్రవారం వైసీపీ నాయకులు కార్యకర్తలు గర్జించారు. నెల్లూరు జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించరు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు. కావలి నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే తన కార్యకర్తలు తో కలిసి పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ నియోజకవర్గాల నుండి తరలివచ్చిన వైసిపి నాయకులు కార్యకర్తలు నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ రైతులు ఎదుర్కొన్న సమస్యలను ఈ సందర్భంగా తెలియజేయడంతో పాటు రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తుంది.అని చెప్పిన కూటమి ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదని విమర్శించారు. గత ప్రభుత్వం రైతుల నుండి ధాన్యాన్ని ప్రతి గింజ రైతుల నుండి కొనుగోలు చేస్తే కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకుంటామని ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లోపే డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తామని తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు కానీ నేడు రైతులను పట్టించుకునే నాథుడే లేడని విమర్శించారు ధాన్యాన్ని 24 గంటల్లో కొనుగోలు చేస్తామని ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. అనంతరం కావలి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత



వైసిపి ప్రభుత్వం లో ప్రతి ఏడాది రైతులకు అండగా నిలబడే కార్యక్రమం చేపట్టామని చెప్పారు అలాగే రైతులకు అవసరమైన బ్యాగులు గోతం పట్ట లను రైతులకు గత ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు. ఆర్ బి కే వ్యవస్థ ద్వారా రైతులకు అన్ని రకాల సేవలను ఇంటి ముంగిటకే అందించే లక్ష్యంతో రైతు భరోసా కేంద్రాలను తీసుకొచ్చిందని అందులో భాగంగా కావాలని నియోజకవర్గంలోని కావలి అల్లూరు బోగోలు దగదర్తి మండలాల్లో 63 ఆర్ బి కే సెంటర్లను ఏర్పాటు చేసిందని చెప్పారు అందులో 360కులకు సొంత భవనాలు ఉండగా మిగిలిన 33 ఆర్బీలకు అద్దె భవనాలు ఏర్పాటు చేసిందని తెలిపారు ఒక్క ఆర్ బి కె నిర్మాణానికి 23.94 లక్షలవంతున ఖర్చు చేసిందని గుర్తు చేశారు. సేవలు అందించేందుకు ఆర్బికేల్లో 44 మంది సిబ్బంది నియమించిన ఘనత ఒక వైసీపీ ప్రభుత్వానికే దక్కిందని చెప్పారు ఆర్ బి కేల ద్వారా ఏటా రబీ సీజన్లో 5000 ఖరీఫ్ సీజన్లో 2000 క్వింటాలకు నాణ్యమైన విత్తనాలను రైతులకు ప్రభుత్వం రాయితీ ద్వారా అందజేసిందని చెప్పారు... అయితే ఇటీవల అకాల వర్షాలతో నారు ముళ్ళు దెబ్బతిన్న రైతులకు 80 శాతం సబ్సిడీపై మళ్లీ విత్తనాలను సైతం పంపిణీ చేసింది ఏటా సుమారు 2000 టన్నులకు పైగా ఎరువులను ఇంటి ముంగిటికే అందజేశారని తెలిపారు.పంట నారుమల్లు



సమయంలో ఏటా ఒకటి పాయింట్ 50 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు కనీసం మద్దతు ధర అందించిందని తెలిపారు.. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రబీ సీజన్లో అన్నదాత సుఖీభవ పథకం కింద సాయం అందజేస్తామని రైతులకి ఏటా 20 వేల రూపాయలు అందజేస్తామని చెప్పారని అయితే రవి సీజన్ మొదలైనప్పటికీ ఎన్నికలలో ఇచ్చిన హామీ 20 వేల రూపాయలను రైతులకు అందజేయలేదని తెలిపారు. అలాగే రైతులకు అవసరమైన దెబ్బతిన్న వరి నారుమొల్లను అందచేయలేదని అన్నారు. ప్రభుత్వం తన మొండి వైఖరిని దేశానికి వెన్నుముక రైతు అనే పదానికి నా నాంది పలకాలని డిమాండ్ చేశారు...ర్యాలీలో నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు చంద్రశేఖర్ రెడ్డి, మేరుగ మురళిధర్, మాజీ ఎమ్మెల్యేలు కిలివేటి సంజీవయ్య, రామి రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, నెల్లూరు నియోజకవర్గాల సమన్వయకర్తలు మధుసూదనరావు, మేకపాటి రాజగోపాల్ రెడ్డి, ఆనం విజయకుమార్ రెడ్డి, వైయస్ఆర్ సీపీ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### అన్నదాతకు అండగా వైఎస్ఆర్ సిపి ర్యాలీకి బి.కె.ఎస్

# మండలం వైయస్సార్సీపీ శ్రేణులు

**బుక్కరాయసముద్రం డిసెంబర్ 13 సూర్య న్యూస్** రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ "అన్నదాతకు అండగా వై.యస్.ఆర్.సీ.పీ" ర్యాలీని విజయవంతం చేయుటకు





బుక్కరాయసముద్రం మండలం లోని నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీగా భారీ జన సందోహంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల జడ్పీటీసీ నీలం భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సమస్యలను గాలికి వదిలేసింది అన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు రైతులు కండగా ఉంటామని చెప్పి రైతులను నమ్మించి మోసం చేశారని కూటమి ప్రభుత్వం కుటిల రాజకీయాలకు రైతన్నలను బలి చేస్తూ, రైతన్నలకు ఇస్తానన్న అన్నదాత సుఖీభవ పథకం క్రింద పెట్టుబడి సాయంగా ఏడాదికి రూ.20,000 కూడా మొండి చేయి చూపించారని, వరి, వేరుశనగ, మొక్కజొన్న, ఇతర పంటలకు కనీస మద్దతు ధర కలిపించాలని, జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహం వద్ద నుంచి కలెక్టరేట్ వరకు రైతులతో ర్యాలీగా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించడం జరగింది. ఈ ర్యాలీకి రైతులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ పార్వతీ తోపాటు ఎంపీటీసీలు, సర్పంచులు, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు పాల్గొన్నారు.

### శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానం లో మహా వైభవంగా

# ప్రసన్నాంజనేయ స్వామి వ్రతం

**గుంతకల్లు డిసెంబర్ 13 సూర్య న్యూస్ :** శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు ప్రసన్నాంజనేయ స్వామి ప్రత్యేక అభిషేకాలు తో పాటు వ్రతాలు విశేష విశిష్టత






పూజలు ఆలయ అర్చకులు నందకిషోర్ స్వామి, రాకేష్ స్వామి, చెన్నకేశవ స్వామి వారిచే ఆలయ ధర్మకర్త తలారి శకుంతలమ్మ పరశురాముడు చేతులు మీదుగా ప్రత్యేక పూజాలు ఆంజనేయ స్వామి ఇరుముడి కట్టిన స్వాములు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నందకిషోర్ స్వామి మాట్లాడుతూఆంజనేయ స్వామిని ఏ విధంగా పూజిస్తే ఆంజనేయ స్వామికి సంబంధించిన ఏ పరిహారాలు పాటిస్తే ఆంజనేయ స్వామి సంపూర్ణమైన అనుగ్రహం సంవత్సరం మొత్తం కలిగే సకల శుభాలను సిద్ధింప చేసుకోవచ్చని తెలియచేశారు. మార్గశిర మాసంలో శుక్లపక్షంలో వచ్చే త్రయోదశి స్థితి రోజు హనుమద్ వ్రతాన్ని ఆచరించాలని ధర్మసింధు నిర్ణయ సింధు అనే గ్రంథాల్లో చెప్పారు అంటే ఆంజనేయస్వామి లంక నగరంలో సీతమ్మవారిని మొట్టమొదటిసారి చూసిన రోజు మార్గశిర శుక్ల త్రయోదశి కనిపించిన రోజు కాబట్టి ఆ తర్వాత గంగ సింధూరంలో నువ్వుల నూనె కలిపి ఆ గంగ సింధూరం బొట్లు ఆంజనేయస్వామిని పూజిస్తూ హం హనుమతే నమః మంత్రాన్ని 21 సార్లు చదవాలి దీనివలన మనకు అష్ట ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని అన్నారు.చెన్నకేశవ స్వామి మాట్లాడుతూ హనుమాన్ వ్రతం పురస్కరించుకొని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో 8 అడుగుల 9 ఇంచులు ఎత్తుగల ఏకశిలా కృష్ణశిల విగ్రహం ప్రసన్న ఆంజనేయస్వామి వారికి విశేష పూజలు జరుగుతూ ఆంజనేయస్వామి మాలదారులందరికీ ప్రజలకు ఆంజనేయస్వామి కృపతోపాటు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దివ్య ఆశీస్సులు ఉంటాయని అన్నారు.తలారి పరశురాముడు మాట్లాడుతూ ప్రతి పండగలు విశేషమైనటువంటి స్వామివారి జయంతిలు పౌర్ణమిలో అమావాస్యలు ఏకాదశిలో ఎన్నో విశిష్టత పూజలు జరగడం చాలా సంతోషిస్తున్నాము.ప్రతిరోజు నిత్య అన్న ప్రసాద వితరణ జరగడం ప్రతి దినం వందలాదిగా స్వామి అమ్మవారి భక్తులకు అన్న ప్రసాదం అందించడం మా భాగ్యంగా భావిస్తూ చలి వాన పడుతున్న సందర్భంగా నిన్నటి రోజున దేవస్థానం నందు దాదాపుగా వెయ్యి మంది హనుమాన్ భక్తులు రాత్రి నిద్రించడం జరిగినది. 16.12.24 నుండి ధనుర్మాసం ప్రారంభం 13.01.25తేదీ వరకు తెల్లవారుజామున నాలుగు గంటల నుండి స్వామి అమ్మవారి అభిషేకాలు సుప్రభాత సేవలు పూజా కార్యక్రమాలు జరుగుతాయని 09.1.2025 గురువారం రాత్రి 11 గం.55 ని.లకు స్వామి అమ్మవారి దర్శనంకు దేవాను దేవతలు వచ్చే మోక్ష ద్వారం ఉండడం ప్రత్యేక విశేషం భక్తులకు ఉదయం గడప దర్శనం ఉండడం మరో విశేషమని 10.01.2025 శుక్రవారం ఉదయం ఐదు గంటల నుండి ముక్కోటి వైకుంఠ ఏకాదశి చాలా దేవుడి ఆశీస్సులతో అంగరంగ వైభవంగా జరుగును అని అన్నారు.కార్యక్రమంలో ఆంజనేయస్వామి మాలదారులు లక్ష్మీనారాయణ స్వామి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ కమిటీ సభ్యులు అన్నప్రసాదఆశ్రమం సేవకులు పాల్గొనడం జరిగినది.

## ఘనంగా గుమ్మనూరు ఈశ్వర్ జన్మదిన వేడుకలు





**గుంతకల్లు/గుత్తి డిసెంబర్ 13 సూర్య న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ జన్మదిన సందర్భంగా ఎంఎల్ఏ సోదరుడు గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ కేక్ కట్ చేసిన అనంతరం గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి నందు గర్భిణీ స్త్రీలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం గుంతకల్లు నియోజ కవర్గం శాసనసభ్యులు గుమ్మ నూరు జయరాం తల్లి శారదమ్మ మరియు గుమ్మనూరు నారాయణస్వామి భార్య త్రివేణి జ్ఞాపకార్థకంగా ప్రతి శుక్రవారం గుత్తి పట్టణం ప్రభుత్వ ఆసుపత్రి నందు గర్భిణీ స్త్రీలకు ఉచిత భోజనం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. గుమ్మనూరు ఈశ్వర్ జన్మదిన సందర్భంగా ఈ శుక్రవారం వన్నెదొడ్డి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సంజీవ్ రాజు గుత్తి ప్రభుత్వా సుపత్రి నందు గర్భిణీ స్త్రీలకు ఉచిత పోషకా భోజనం అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ చేతుల మీదుగా గర్భిణీ స్త్రీలకు ఉచిత భోజనం ఆహారాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి కార్యకర్తలు జనసేన సైనికులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ వరి దాన్యాన్ని మద్దతు ధరతో అమ్ముకోండి

## రబి పంటలకు ఇన్సూరెన్సు చేసుకోండి...వ్యవసాయ అధికారి శ్యాం సుందర్ రెడ్డి

**బుక్కరాయసముద్రం డిసెంబర్ 13 సూర్య న్యూస్** మండలములో ఖరీఫ్ లో పండించిన మేలు రకం వరి పండించిన రైతులు మద్దతు ధరతో అమ్ముకోవాలని దళారుల బారిన పడి తక్కువ ధరకు అమ్ముకోవద్దని మండల వ్యవసాయధికారి తెలియజేసారు. వరి క్వింటాలును రూ. 2320/- లతో పౌర సరఫరాల సంస్థ ద్వారా కొనుగోలు చేయుచున్నదని కొనుగోలు కేంద్రాన్ని గార్లదిన్నె మండలం లోని కల్లూరు గ్రామములో ని వ్యవసాయ సబ్ మార్కెట్ కమిటీ నందు ఏర్పాటు చెయ్యడమైనదని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తేమశాతం 17% ఉండేవిదంగా ఆరబెట్టుకోవాలని తెలియజేయడమైనది. పంట ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, బ్యాంకు పాసు పుస్తకం తీసుకు పోవలసినదిగా కోరడమైనది.అదేవిదంగా రబి లో సాగు చేసిన పంటలకు ఇన్సూరెన్సు చేసుకోవాలని పప్పుశనగకు ఎకరాకు రూ. 450/-, వరికి ఎకరాకు రూ. 630/- జొన్నకు రూ. 315/-, మొక్కజొన్నకు రూ. 525/-, వేరుశనగకు రూ. 480/-. ఇన్సూరెన్సు కామన్ సర్వీస్ సెంటర్ ల ద్వారా చేసుకోవాలని పంట సాగుపత్రం, ఆధార్ కార్డు,బ్యాంకు పాస్ పుస్తకం



తీసుకొని వెళ్లి పైన తెలిపిన మొత్తాన్ని చెల్లించవలెనని తెలియజేయడమైనది. చివరిగా రెండు రోజులు మాత్రమే ఉన్నదని వరికి డిసెంబర్ నెల అనగా ఈ నెల చివరివరకు చెల్లించెందుకు అవకాశం ఉన్నదని తెలియజేయడమైనది. కావున రైతు సోదరులు ఈ అవకాసాన్ని వినియోగించుకోవలసినదిగా మండల వ్యవసాయ అధికారి శ్యాంసుందర్ రెడ్డి కోరడమైనది.

### సాగునీటి సంఘం ఎన్నికల నిర్వహణపై అధికారులతో

# ప్రత్యేక సమావేశం

**శింగనమల డిసెంబర్ 13సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో శనివారం నిర్వహించనున్న సాగునీటి సంఘం ఎన్నికలపై అధికారులతో



ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు తహశీల్దార్ బ్రహ్మయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీటి సంఘం ఎన్నికలలో అధికారులు ,పోలింగ్ అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిం చారు. ఈ సందర్భంగా సిఐ కౌలుట్లయ్య మాట్లాడుతూ సాగునీటి సంఘం ఎన్నికక పోలింగ్ లో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు.వెంటనే చర్యలు తీరుకుంటామని తెలాయజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నిర్మల కుమారి,ఎఓ అన్వేష్ కుమార్ ,ఎస్ఐ శరత్ చంద్ర, వివిధ శాఖల అధికారులు,పోలింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో...

# భారీ అన్న సమారాదన



**చాగల్లు డిసెంబర్ 13 సూర్య న్యూస్ :** కొవ్వూరు అసెంబ్లీ పరిదిలో ఉన్న చాగల్లు మండలంలోని చాగల్లు గ్రామంలో ఉన్నబస్ స్టాండ్ లోని ప్రధాన కూడలిలో కొలువైఉన్న శ్రీ వల్లి దేవసేన సుబ్రమణ్య స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యం షష్ఠి ఘనంగా నిర్వహించారు షష్టి ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గురువారం భక్తులకు భారీ అన్న సమారాదన ఏర్పాటు చేశారు పరిసర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు సుమారుగా 5 వేల మంది భక్తులు పాల్గొన్నారని ఆలయ కమిటీ ఆళ్ళ హరిబాబు తెలిపారు .

# పంచాయతీల అభివృద్ధి కృషి చేయాలి

**ఎంపీడీవో శ్రీనివాస్**

**గోపాలపురం డిసెంబర్ 13 సూర్య న్యూస్:** గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలి ఎంపీడీవో ఎస్ఎస్ శ్రీనివాస్ అధికారులకు సూచించారు. శుక్రవారం మండల పరిషత్



సమావేశపుహాలలో సుస్థిర అభివృద్ధి అంశాలపై నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు నేటితో ముగిసింది. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి అంశాలపై మొదటి భాగం 89 మందికి శిక్షణా తరగతులు ముగిసింది. గ్రామాలలో పారిశుధ్య%శీ%, త్రాగినీటి సమస్య లేకుండా, క్లీన్ అండ్ గ్రీన్, ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నీడ స్వచ్ఛంద సేవా సంస్థ కరస్పాండెంట్ చాపల బాబురావు, గ్రామ పంచాయతీల గ్రామ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఎర్రకాల్వ రిజర్వాయర్ ప్రాజెక్ట్ ఎత్తిపోతలను

# ఆధునీకీకరణకు చర్యలు చేపట్టాలి

**కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ పురందేశ్వరి విజ్ఞప్తి**

**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 13సూర్య న్యూస్:** ఎర్రకాల్వ రిజర్వాయర్ ప్రాజెక్ట్ ఎత్తిపోతలను పటిష్టపరిచి, డ్రైనేజీని మెరుగుపరిచి, రిజర్వాయర్ సామర్థ్యాన్ని పెంచడం ద్వారా ప్రాజెక్టును ఆధునీకరించాలని, తద్వారా వరదలను నిరోధించాలని కేంద్ర ప్రభుత్వానికి రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి శుక్రవారం ఒక విజ్ఞప్తి చేసారు. ఈమేరకు 377 రూల్ ప్రకారం లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు ఇచ్చి, రికార్డు చేయించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలానికి చెందిన కొంగువారిగూడెం గ్రామంలో శ్రీ కరాటం కృష్ణమూర్తి ఎర్రకాలువగా పిలిచే ఈ ప్రాజెక్ట్ 1976లో ప్రారంభమైనప్పటి నుంచి కీలకమైన జల వనరుగా




ఉంటూ, 24,700 ఎకరాల భూమి సాగుకి దోహదపడుతోందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్, 185 కిలోమీటర్లు విస్తరించి ఉప్పుటేరులో కలిసే ఎర్రకాల్వ పై నిర్మించగా, ఇందులో 2.73 కిలోమీటర్ల పొడవైన ఎర్త్ డ్యామ్, స్పిల్వే రెగ్యులేటర్, కాలువల నెట్‌వర్క్‌తో కూడిన వ్యవస్థగా ఉంటూ, ఈ ప్రాంత వ్యవసాయం సమర్థవంతంగా సాగడానికి కీలకపాత్ర పోషిస్తోందని ఆమె వివరించారు. అయితే 2018లో వచ్చిన తుపాను వంటి ప్రకృతి వైపరీత్యాలు ఈ ప్రాజెక్ట్ మౌలికసదుపాయాల్లో ఉన్న లోపాలను వెలుగులోకి తెచ్చాయని, వరదనీరు రిజర్వాయర్ సామర్థ్యాన్ని మించి చేరి, రైతుల జీవనోపాధి, వ్యవసాయ భూములను, నిర్మాణాలను నాశనం చేసిందని, ఈ సమస్య లను పరిష్కరించడానికి చేపట్టిన చర్యలు ఇప్పటికీ పూర్తికాలేదని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు. అందువల్ల, కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌ను ఆధునీకరించి, వరదల నుంచి రక్షించేలా మార్పులు చేయాలని, తద్వారా గట్టు బలపరిచే పనులు, డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధి, రిజర్వాయర్ సామర్థ్యాన్ని పెంచే చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. ప్రజల జీవనోపాధిని రక్షించడానికి, వ్యవసాయానికి స్థిరత్వం క్లైపించడం ద్వారా ఈ ప్రాంతంలో ఆర్థిక స్థిరత్వానికి ఇది చాలా అవసరమని ఆమె వివరించారు. ఇటీవల వరదల వలన కలిగిన ఇబ్బందులను ఎంపీ పురందేశ్వరి ప్రత్యక్షంగా పరిశీలించిన నేపథ్యంలో కేంద్రానికి ఆమేరకు నివేదించారు.

### భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా

# రెవెన్యూ సదస్సులు

**ఎమ్మార్వో అజయ్ బాబు**

**గోపాలపురం డిసెంబర్ 13 సూర్యన్యూస్:** రైతుల భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని, మండల తాసిల్దార్ కే .అజయ్ బాబు అన్నారు. శుక్రవారం మండ లంలోని చిట్యాల గ్రామం పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ మీ భూమి మీ హక్కు సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ అజయ్



బాబు మాట్లాడుతూ మండలంలో పాసు బుక్కులు లేక ఇబ్బంది పడుతున్న రైతులు, తమ వివరాలు తెలియజేయాలని అన్నారు. రైతుల వివరాలు అడంగల్ లో రికార్డుల్లో కూడా నమోదు అవుతున్నాయని అన్నారు. రికార్డుల్లో నమోదు కాని రైతులు అర్జీలు పెట్టుకోవాలని సూచించారు. సహజంగా పూర్వం ఒకరి సర్వే నెంబర్ పై మరొకరికి పాస్ బుక్కులు ఉంటే రైతులు సదస్సులో తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. రైతుల భూములకు సంబంధించిన సమస్యలను తెలియజేసి పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు గద్దె హరిబాబు, నూతంగి దొరబాబు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా యువ నాయకుడు ఈశ్వర్ జన్మదిన వేడుకలు

**పామిడి డిసెంబర్ 13 సూర్య న్యూస్** గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి మండల ఇన్చార్జి గుమ్మనూ రు ఈశ్వర్ జన్మదిన సందర్భంగా పామిడి పట్టణంలో ఉన్నటువంటి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేశారు యువ నాయకుడు ఈశ్వర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు వీరితోపాటు నీలూరు గ్రామానికి చెందిన వెంకటేష్ ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు అనంతరం తెదేపా నాయకులు మాట్లాడుతూ యువ నాయకుడు జన్మదినం సందర్భంగా ప్రతి ఒక్కరికి పండుగ వాతావరణం నెలకొనే విధంగా వేడుకలు నిర్వహించాము ఎందుకంటే ఇలాంటి నాయకుడు రాబోయే రోజుల్లో మనందరికీ అండగా ఉండటమే గాక నియోజకవర్గం ఎస్సీ బీసీ మైనార్టీలు అందరికీ న్యాయం జరుపుతారని నమ్మకంతో పాటు భరోసా కూడా కల్పించారు గతంలో చాలామంది శాసనసభ్యులను చూసాము కానీ ఇచ్చిన మాట ప్రకారం ఎవరు కట్టబడి ఉండకుండా ఎన్నికల సమయం అయిపోయిన తర్వాత నువ్వు ఎవరో నేనెవరో అనే విధంగా ఉండేవారు గుమ్మనూరు కుటుంబం అలా కాదు ప్రతి ఒక్కరూ



అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఉంటుందన్న ఆ కుటుంబంలోనే అందరికీ మంచి చేయాలని ఉద్దేశంతో మన ముందుకు వచ్చిన మండల ఇన్చార్జి గుమ్ములూరు ఈశ్వర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### అగ్రహార పేట సాయిబాబా మందిరంలో

# సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

**తిరుపతి / నాయుడుపేట డిసెంబర్ 13సూర్య న్యూస్** ఆదివారం శ్రీ దత్త జయంతి పురస్కరించుకుని నాయుడుపేట నందు అగ్రహారపేటలోని సాయిబాబా మందిరం నందు సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జరుపుతుంటారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిపే విధంగా ఈ సంవత్సరం కూడా శ్రీ దత్త జయంతి పౌర్ణమి ఆదివారం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం జరుపుతున్నామని పాల్గొనవలసిన వారు ముందుగానే గుడి వద్ద సంప్రదించాలని వ్రతం ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని అనంతరం మధ్యాహ్నం అన్న ప్రసాద సేవ కార్యక్రమం జరుగుతోందని భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అనుగ్రహం పొంది తీర్థప్రసాదర సేకరించాలని ఆలయ కమిటీ వారు కోరారు.



### బీ సీ బడుగు బలహీన వర్గాలకు

# అండగా పోరాడండి

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 13సూర్య న్యూస్** తాడేపల్లిలో వై ఎస్ ఆర్ సి పి కేంద్ర కార్యాలయంలో వై.యస్ జగన్మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన కాకినాడ స్మార్ట్ సిటీ మాజీ చైర్మన్ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీ.సీ సెల్ రీజనల్ కోఆర్డినేటర్ అల్లి రాజబాబు యాదవ్.ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికలలో బీసీ ,ఎస్సీ,ఎస్టీ బడుగు,బలహీన వర్గాల వారికి సూపర్ సిక్స్ పేరుతో కూటమి ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్కటి అమలు చేయకుండా చేసిన మోసాలను ప్రజలకు తెలియపరుస్తూ వారికి అండగా నిలిచి పోరాడాల వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు ఈనెల 13 ,27 జనవరి మూడో తారీఖున తలపెట్టిన రైతు విద్యుత్తు చార్జీల పెంపు, మరియు విద్యార్థులకు కట్టవలసిన ఫీజు బకాయిలు మరియు అమ్మఒడి, విద్యాదీవన, వసతి దీవన మొదలగు అనేక కూటమి ప్రభుత్వం మోసాలపై పోరాడాలని ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచించారు.



### ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ

# ఆదేశానుసారం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో జాతీయ లోక్ అదాలత్**

**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 13సూర్య న్యూస్:** జాతీయ న్యాయసేవాధికార సంస్థ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో అన్ని కోర్టుల నందు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుననీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గంధం సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.జాతీయ లోక్ అదాలత్ నిర్వహించే కోర్టులు, రాజమహేంద్రవరం అమలాపురం ,కాకినాడ పెద్దాపురం , పితాపురం , రామచంద్రపురం ,రాజోలు , ఆలమూరు ,తుని , ముమ్మిడివరం , కొత్తపేట , ప్రత్తిపాడు , అనపర్తి , రంపచోడవరం , అడ్డతీగల ఈ జాతీయ లోక్ అదాలత్ నందు,కోర్టులలో పెండింగ్ లో ఉన్న సివిల్ తగాదాలు, యాక్సిడెంట్ కేసులు, బ్యాంకు కేసులు రాజీపడ్డదగ్గ క్రిమినల్ కేసులు మరియు ప్రీ-లిటిగేషన్ కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరింపబడునని పేర్కొన్నారు.కావున కక్షిదారులందరు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకుని జిల్లా వ్యాప్తంగా జరుగు జాతీయ లోక్ అదాలత్ నకు ఉదయం 10 గంటల నుండి తమ యొక్క కేసులను ఆయా కోర్టుల నందు పరిష్కరించు కోవలసినదిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత ఒక ప్రకటన లో తెలియజేశారు.

### సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో

# ఏపీ నెంబర్-1గా నిలుస్తుంది

**ఆయనకున్న దూరదృష్టి మరెవరికీ లేదు**

**ఈ విజన్ ఇతర రాష్ట్రాలకు కూడా మార్గదర్శక మవుతుందన్నాయి**

**స్వర్ణాంధ్ర విజన్-2047 విడుదల సందర్భంగా పరిటాల శ్రీరామ్, ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ**

**శ్రీ సత్యసాయి బ్యూరో డిసెంబర్ 13 సూర్య న్యూస్** సీఎం చంద్రబాబు సారథ్యంలో ఏపీ దేశంలోనే నెంబర్ వన్ గా నిలుస్తుందని ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శనివారం విజయవాడలో విడుదల చేసిన స్వర్ణాంధ్ర విజన్ - 2047 పై వారు ప్రశంసల వర్షం కురిపించారు. ఇందులో అంశాలు చూసిన తర్వాత ముఖ్యమంత్రి చంద్ర బాబుకు ఉన్న దూరదృష్టి మరెవరికీ లేదన్నది స్పష్టంగా అర్థమైందన్నారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేలా స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ ఉందన్నారు. అయితే అంతలోపే రాష్ట్రం నెంబర్ వన్ అవుతుందన్న నమ్మకం మాకుందన్నారు. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రం అన్ని విధాలుగా వెనుకబడిందన్నారు. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రం మళ్లీ గాడిలో పడిందన్నారు. అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ ముఖ్య ఉద్దేశమని.. ఉద్యోగ, ఉపాధి కల్పనతోపాటు రైతుల ఆదాయాన్ని పెంచుతూ, మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేసేలా స్వర్ణాంధ్ర విజన్ రూపొందించారన్నారు. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధి, ఇంటింటికీ నీటి భద్రత, రైతు - వ్యవసాయ సాంకేతికత, ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్), శక్తి మరియు ఇంధనాల వ్యయ నియంత్రణ, అన్ని రంగాలలో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర, అన్ని దశలలో సమగ్ర సాంకేతికత వంటి 10 సూత్రాలతో విజన్ 2047 రూపొందిం చారన్నారు. ఇది కచ్చితంగా మిలిగిన రాష్ట్రాలకు మార్గదర్శకంగా ఉంటుందని పరిటాల శ్రీరామ్ పరిటాల సునీత స్పష్టం చేశారు.



# సాక్షి జర్నలిస్టుల పై దాడి పిరికిపందల చర్య

**విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టుల పై దాడి చేయడం హేయమైన చర్య ..రాజకీయంగా కక్ష్యలు ఉంటే రాజకీయంగా చూసుకోవాలి**

**జర్నలిస్టును టార్గెట్ చేసి దాడి చేయడం పిరికిపందల చర్య...దాడి చేసిన వారిపై హత్యా యత్నం కేసులు నమోదు చేయాలి**

**జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలి ..ఏపీయూడబ్ల్యూజే డిమాండ్**

జర్నలిస్టుల పై దాడిని ఖండించిన ఏపీయూడబ్ల్యూజే నేతలు

**కర్నూలు డిసెంబర్ 13 సూర్య న్యూస్** పులివెందుల నియోజకవర్గం, వేముల మండల కేంద్రం లో నీటి సంఘాల ఎన్నికల కవరేజ్ కు వెళ్లిన సాక్షి జర్నలిస్టుల పై దాడి చేయడం పిరికిపందల చర్య అని ఐజేయూ జాతీయ సమితి కే నాగరాజు, ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎన్ వీ సుబ్బయ్య, గౌరవ సలహాదారులు వైవీ క్రిష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బి సుంకన్న, కోశాధికారి అంజి, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా నాయకులు హరికిషన్, మధు సూధన్ గౌడ్, హుస్సేన్ జిల్లా సహాయ కార్యదర్శులు శివ రాజ్ కుమార్, అవినాష్, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి మండిపడ్డారు. పులివెందుల నియోజకవర్గం లో సాక్షి జర్నలిస్టుల పై జరిగిన దాడి ఘటనమీద శుక్రవారం వారు మీడియా తో మాట్లాడారు. సాగునీటి ఎన్నికలను కవరేజ్ చేయడానికి వెళ్లిన సాక్షి టీవీ కరస్పాండెంట్ శ్రీనివాసులు, కెమెరామెన్ రాము, సాక్షి పత్రిక రిపోర్టర్ రాజారెడ్డి లపై టీడీపీకి చెందిన నేతలు, కార్యకర్తలు మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచడం దుర్మార్గం అన్నారు. అంతేకాకుండా సాక్షి 4జీ కిట్టు, కెమెరాలు, సెల్ ఫోన్లు కూడా లాక్కొని పగులగొట్టరాన్నారు. రాజకీయ కక్షలు ఏమైనా ఉంటే రాజకీయంగా చూసుకోవాలని హితవు పలికారు. రాజకీయంగా చూసుకోలేక మధ్యలో జర్నలిస్టుల మీద దాడులు చేయడం రాజకీయ నాయకులకు అలవాటు అయ్యిందన్నారు. గత ప్రభుత్వాల హయంలో కూడా ఇలాగే జర్నలిస్టుల మీద దాడి చేశారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. అధికారంలో ఏ పార్టీలు ఉన్నా.. జర్నలిస్టుల జోలికి వస్తే సహించేదే లేదన్నారు. తక్షణమే పులివెందుల పోలీసులు స్పందించి జర్నలిస్టుల పై దాడి చేసిన వారి మీద హత్యాయత్నం కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో జర్నలిస్టులకు రోజు రోజుకు భద్రత లేకుండా పోతోందని, నిజాలు నిర్భయంగా రాసినా, వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేసినా దాడులు చేయడం, బెదిరింపులకు పాల్పడం, తప్పుడు కేసులు పెట్టడం రోజు రోజుకు పెరిగిపోతోందన్నారు. ఇది ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదం అన్నారు. కనుక తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సాక్షి జర్నలిస్టుల పై దాడిచేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏపీయూడ బ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు మధు వీడియో జర్నలిస్టులు సంఘం జిల్లా అధ్యక్షుడు స్నేహల్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా వైసీపీ ధర్నా

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 13 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం అన్నదాతలను మోసం చేస్తుందని వైసీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. శుక్రవారం ముందుగా కాకినాడ జిల్లా పరిషత్ సెంటర్ నుంచి వైసీపీ శ్రేణులతో జిల్లా కలెక్టరేట్ వరకు ధర్నా సాగింది. మాజీ సీఎం వైఎస్ జగన్ రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు రైతులతో ధర్నా నిర్వహించారు. ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని రైతులకు ఇస్తానన్న డబ్బుని వెంటనే వారి ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జేసీకి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు, ఎమ్మెల్సీ పి అనంత ఉదయభాస్కర్, వైసీపీ నాయకులు దాడిశెట్టి రాజా, నాగులాపల్లి ధనలక్ష్మి, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, ముద్రగడ పద్మనాభ రెడ్డి, దవులూరి దొరబాబు, తోట రాంజీ, పొలసపల్లి సరోజ, సుంకర శివప్రసన్న, జమ్మలమడక నాగమణి, మాకినీడి శేషు కుమారి, అంగూరి లక్ష్మీ శివకుమారి తదితరులు పాల్గొన్నారు.




### ములుగుందం జెడ్పిహెచ్ పాఠశాలలోని సమస్యలు పరిష్కారానికి

# కలసికట్టుగా పనిచేద్దాం

**: జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గం ఇంచార్జి తెర్నేకల్ వెంకప్ప**

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 13 సూర్య న్యూస్:** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం లోని ఆస్పరి మండలం ములుగుందం జెడ్పిహెచ్ పాఠశాలలోని సమస్యల పరిష్కారానికి కలసికట్టుగా పనిచేయాలని జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గం ఇంచార్జి తెర్నేకల్ వెంకప్ప అన్నారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గం ఇంచార్జి తెర్నేకల్ వెంకప్ప శుక్రవారం ఆస్పరి మండలం ములుగుందం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం గ్రామంలో వెలిసిన శ్రీ దస్తగిరయ్య స్వామి దర్గా నందు ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఆస్పరి మండలం అధ్యక్షులు అరవింద్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ ఉదయ్, జనసేన పార్టీ ఉపాధ్యక్షు శివ, జనసేన పార్టీ నాయకులు పూజారి శ్రీనివాసులు, వీరేంద్ర, విశ్వనాథ్, సోమశేఖర్, గిడ్డయ్య, వినోద్, మహదేవ్, వీరేష్, మహేష్, అనిల్, ఉగాది, అంజి, గురు స్వామి, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.





### ఉక్కు పరిశ్రమతో యువతకు

# ఉపాధి కల్పించాలి

**తెలంగాణ గిరిజన సంఘం(టిజిఎస్)డిమాండ్**

**మహబూబాబాద్ డిసెంబర్ 13 సూర్య న్యూస్:** బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని వెంటనే ఏర్పాటు చేసి జిల్లాలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఈ విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బానోత్ వెంకన్న నాయక్ , భూక్య హరి నాయక్ తెలిపారు. ప్రజా సమస్యల అధ్యయనం లో భాగంగా బయ్యారం మండలంలోని కొత్తగూడెం, లింగగిరి తండా, బాలాజీ పేట, సంతులాల్ పొడ్ తండా గ్రామంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కిషన్ రెడ్డి చేసిన ప్రకటన ప్రజలను ప్రక్కదోవ పట్టించే విధంగా ఉందని అన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ విభజన చట్టంలో పేర్కొన్నారని, కానీ దానిని ఏర్పాటు చేయడంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యాన్ని చేసిందని తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కూడా ఉక్కు పరిశ్రమ పట్ల సరియైన శ్రద్ధ చూపడం లేదని అన్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవకాశాలు లేవని చెప్పడం అనేది బిజెపి ప్రభుత్వం విభజన హామీని తుంగలో తొక్కి నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తుందని అన్నారు. గతంలో ఇక్కడ ఇనుప ఖనిజ నిల్వలు ఉన్నాయని ప్రభుత్వం నివేదిక సమర్పించిందని అయినా దానిని పక్కనపెట్టి ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు విషయంలో ప్రభుత్వాలు తగిన శ్రద్ధ వహించడం లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయకపోతే రాబోయే కాలంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా దశలవారీ పోరాటాలు నిర్వహిస్తామని, మిలిటెంట్ పోరాటానికి సన్నద్ధం అవుతుందని వెల్లడించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గిరిజన సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో పలు అధ్యయన బృందాల ద్వారా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వేల ద్వారా వచ్చిన సమస్యలపై రాబోయే కాలంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ సర్వే కార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకులు భూక్యా వెంకటేశ్వర్లు, శోభన్ నాయక్ , మన్సూర్ నాయక్ గ్రామ కార్యదర్శి సతీష్ , మోహన్ , బద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.




### విభజన చట్ట హామీ ప్రకారం బయ్యారంలో

# ఉక్కు పరిశ్రమను నిర్మాణం చేయాల్సిందే

**ఉక్కు పరిశ్రమ సాధన కమిటీ కన్వీనర్ గౌని ఐలయ్య**

**మహబూబాబాద్ డిసెంబర్ 13 సూర్య న్యూస్:** పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బయ్యారంలో ఉక్కు పరిశ్రమ స్థాపన సాధ్యం కాదని రాతపూర్వక సమాధానంలో పేర్కొనడం ఇది అత్యంత హాస్యాస్పదమైనది.విభజన చట్టంలో పొందుపరిచిన నాడు ముడి ఖనిజ నిల్వల ప్రస్తావనే రాలేదు.ఉక్కు పరిశ్రమ స్థాపనకు ఖనిజ నిల్వలకు సంబంధం లేదు.ఖనిజం వుంటేనే ఉక్కు పరిశ్రమ పెట్టాలనే నిబంధన ఏమీ లేదు.విశాఖపట్నం ఉక్కు పరిశ్రమకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఎలాంటి ముడి ఖనిజాన్ని కేటాయించలేదు. 600 కిలోమీటర్లు దూరంలో ఉన్న ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం నుండి ముడి ఇనుప ఖనిజాన్ని,400 కిలోమీటర్ల దూరంలో వున్న బయ్యారం సమీపంలోని మాదారం నుండి డోలమైట్ ను,భద్రాద్రి జిల్లా నుండి బొగ్గును తీసుకెళుతూ విశాఖపట్నం ఉక్కు పరిశ్రమ లక్షల కోట్ల రూపాయల లాభాలను గడిస్తుంది.బయ్యారానికి చత్తీస్ ఘడ్ ఇనుప ఘనులు 200 కిలోమీటర్ల లోపే వుంటాయి. 15కిలో మీటర్ల దూరంలో మాదారం డోలమైట్,25కిలోమీటర్ల దూరంలో ఇల్లందు బొగ్గు ఘనులు వున్నాయి.దీని ప్రకారం బయ్యారం ఉక్కు పరిశ్రమకు చత్తీస్ ఘడ్ నుండి ముడి ఖనిజాన్ని తెచ్చుకొన్నా విశాఖ స్టీల్స్ కంటే ఎక్కువ లాభాలు వస్తాయి. అన్ని వనరులు ఉన్న బయ్యారం ఉక్కు పరిశ్రమను కుంటి సాకులతో ఎగవేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చూస్తున్నది. అందులో భాగమే కిషన్ రెడ్డి ప్రకటన. అసలు దేశంలో ప్రభుత్వ రంగ పరిశ్రమలను పెట్టడానికే బిజెపి సిద్ధంగా లేదు. ఉన్న పబ్లిక్ రంగ సంస్థలనే ప్రైవేటు వాళ్లకు కట్టబెడుతున్నారు. తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంతకుముందు కూడా బయ్యారంలో ఉక్కు పరిశ్రమ సాధ్యం కాదు అని ప్రకటించాడు. విభజన చట్టంలో పేర్కొన్న తెలంగాణ హక్కు అయిన బయ్యారం ఉక్కు పరిశ్రమని సాధించటానికి కృషి చేయాల్సిన మంత్రి కిషన్ రెడ్డి ఉక్కు పరిశ్రమ సాధ్యం కాదని ప్రకటించటం బాధ్యతా రాహిత్యం. బయ్యారం ఉక్కు పరిశ్రమ తెలంగాణ ప్రజలు సాధించుకున్న చట్టబద్ధమైన హక్కు. అది సాధ్యం కాదు అని ప్రకటించే హక్కు, అధికారం కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేదు. చట్ట ప్రకారం విధిగా బయ్యారం ఉక్కు పరిశ్రమను నిర్మించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉంది. ఇలాగే కుంటి సాకులు చెబుతూ ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేయకుండా తప్పించుకుంటే బిజెపి తగిన మూల్యం చెల్లించక తప్పదని,బయ్యారం ఉక్కు పరిశ్రమ సాధన కమిటీ కన్వీనర్ గౌని ఐలయ్య మీడియా ప్రకటనలో అన్నారు.



సూర్య



## సభ్యత్వ నమోదును...
# పరిశీలించిన పరిశీలకులు

**కాకినాడ బ్యూరో/ సామర్లకోట డిసెంబర్ 13 సూర్య న్యూస్** సామర్లకోట మున్సిపాలిటీలోని 26వ వార్డులో తెలుగుదేశం సభ్యత్వాలు నమోదు కార్యక్రమాన్ని



పెద్దాపురం ఎన్నికల అబ్జర్వర్ బొళ్ల వెంకటరమణ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఆదేశాలతో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పర్యవేక్షణలో పెద్దాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడానికి మహిళలు సైతం ముందుకు వస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా మహిళా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న చంద్రబాబు నాయుడు పార్టీలో సభ్యత్వం తీసుకున్న వారికి రెండు సంవత్సరాల కాలంలో ప్రమాదంలో చనిపోయిన వారికి ఐదు లక్షల బీమా, సహజ మరణానికి పదివేల రూపాయలు, విద్యా, వైద్య రంగంలో సహకారం అందిస్తుందన్నారు. ఈ వివరాలు సభ్యులకు తెలియజేయడంతో ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవడానికి ముందుకు వచ్చి కుటుంబాల సమేతంగా సభ్యత్వాలు పొందుతున్నట్టు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు అడబాల కుమారస్వామి, పార్టీ పట్టణ కార్యదర్శి, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బదుగు శ్రీకాంత్, భీమేశ్వర ట్రస్ట్ బోర్డ్ మాజీ అధ్యక్షులు కంటే జగదీష్ మోహన్, వార్డు ఇన్చార్జిలు నక్క శ్రీనివాసరావు, మల్లిపూడి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దేవాలయాలు వద్ద ఊరేగింపుగా
# ప్రత్యేక పూజలు

**దేవరపల్లి డిసెంబర్ 14 సూర్య న్యూస్** దేవరపల్లిలో గోపాలపురం రోడ్డులో గల శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద శుక్రవారం నాడు హనుమాన్ జయంతి ఉత్సవాలు సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మహిళలు స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు ఈ సందర్భంగా 108 ముత్తైదువులకలశాలతో గ్రామంలో అన్ని దేవాలయాలు వద్దకు ఊరేగింపుగా వెళ్లి పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులుఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అధికంగా పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి అక్షయ సేవా సంస్థ సహాయం

**ఆత్రేయపురం డిశంబర్ 13సూర్య న్యూస్ :** ఆపదలో ఉన్న వారికి అప్పన్న హస్తం అక్షయ సేవా సంస్థ వారు అందజేశారు.రాజోలు మండలం జగ్గన్నపేట గ్రామానికి చెందిన



బైరిశెట్టి ప్రజ్ఞ శ్రీ అను పాపకి ఐ ఫీవర్ వల్ల బ్రెయిన్ స్ట్రోక్ రావడం జరిగింది. వైద్యానికి 15 లక్షల వరకు ఖర్చుయింది. ఇంకా ఖర్చు పెట్టే స్తోమత లేక దాతలు కోసం ఎదురుచూస్తున్నారు. అక్షయ సేవా సంస్థను సహాయం కోరగా సంస్థ నుంచి 10000 రూపాయలు, లండన్ లో ఉన్న మేడపాటి బాలాజీ రెడ్డి 5000 రూపాయలు, మిరియాల సుబ్బరాజు 1000 రూపాయలు, దండుప్రోలు విజయ్ 1000 సహాయం చేశారు. మొత్తం 17000 రూపాయలు అక్షయ సేవా సంస్థ సభ్యులు చేతుల మీదుగా ఇవ్వడం జరిగిందని అక్షయ సేవా సమితి వారు తెలిపారు.

## అన్నదాతకు అండగా వైఎస్ఆర్సిపి పోరుబాట కార్యక్రమం

వినూత్నంగా ఎడ్ల బండ్ల పై ప్రదర్శన

వైసీపీ నెల్లూరు జిల్లా ఇంచార్జ్ కాకాని గోవర్ధన్ రెడ్డి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.

**నెల్లూరు డిసెంబర్ 13 సూర్య న్యూస్** నెల్లూరు వి ఆర్ సి సెంటర్ నుంచి అన్నదాతకు అండగా వైఎస్ఆర్సిపి ర్యాలీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వీఆర్సి సెంటర్ కు చేరుకున్నారు. వైయస్ఆర్సీపీ శ్రేణులు రాకతో ఆ ప్రాంతం కిక్కిరిసింది. ముందుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు



కాకాణి గోవర్ధన రెడ్డి తో , ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి ఇతర నియోజ కవర్గాల ఇన్చార్జులు కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వి ఆర్ సి సెంటర్ నుంచి కలెక్టరేట్ కు ర్యాలీ గా బయలుదేరి వెళ్లారు. కూటమి ప్రభుత్వం రైతులకు చేస్తున్న అన్యాయాలపై వైసిపి నేతలు దారి పొడవునా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అన్నదాతలకు పెట్టుబడి సాయం కింద ఇస్తామన్న 20 వేల రూపాయలను ప్రభుత్వం తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన ఎరువులు యూరియా అందజేయాలని కోరారు. ఉచిత పంటల భీమ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ వై సి పి నాయకులు ముందుకు కదిలారు.అనంతరం కలెక్టరేట్ వద్దకు చేరుకొని కూటమి ప్రభుత్వం రైతులకు చేస్తున్న అన్యాయాలను ఎండగట్టారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అబద్ధపు హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిందని జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. సూపర్ సిక్స్ హామీలు పక్కన పెడితే.. రైతన్నలకు అందాల్సిన పెట్టుబడి సాయం ఇంతవరకు అందించకపోవడం రైతులను తగ్గించుకు బాబు మరో సారి దగా చేయడమేనన్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆరు నెలల్లోనే భారీ ఎత్తున వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు.ప్రజలకు ఎన్నో అబద్ధపు హామీలు గుప్పించి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చారు.తల్లికి వందనం పేరుతో మోసం,అక్క చెల్లెమ్మలకు ఆడబిడ్డ నిధి మోసం,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లింపు మోసం, ఉద్యోగులకు ఐఆర్ మోసం, నిరుద్యోగ భృతి మోసం ఇప్పుడు రైతులకు పెట్టుబడి సాయం అందించకుండా చంద్రబాబు నాయుడు నిలువునా దగా చేశాడని ఆరోపించారు. ఇలా ప్రతి ఒక్కరిని మోసం చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదన్నారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిచి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని..లేదంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం సాగిస్తుందని తెలిపారు.కమిట్మెంట్ ఉన్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి ని.. ప్రజాక్షేమం కోసమే ఆయన ఆలోచన చేస్తుంటారని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి చూపిన బాటలోనే తామంతా నడుస్తామని తెలిపారు.అనంతరం నేతలు జాయింట్ కలెక్టర్ ను కలిసి.. రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ.. రైతు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు మాజీ మంత్రి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ మేరీగా మురళి , మాజీ ఎమ్మెల్యేలు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, కిలివేటి సంజీవయ్య, కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్, ఉదయగిరి నియోజకవర్గం ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేములలో సాక్షి జర్నలిస్టులపై దాడి చేసిన గుండాలను అరెస్ట్ చేయాలి

## మీడియా రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలి...తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలి

### మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు APWJU ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్

**కడప/ వైయస్సార్ బ్యూరో డిసెంబర్ 13సూర్య న్యూస్** పులివెందుల నియోజకవర్గం వేముల మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో నీటి సంఘాల ఎన్నికల కవరేజ్ కు వెళ్లిన సాక్షి టివి విలేఖరి శ్రీనివాసులు, కెమెరామెన్ రాము, సాక్షి పత్రిక రిపోర్టర్ రాజారెడ్డి లపై ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేందుకు వచ్చిన కొంత మంది గుండాలు మూకుమ్మడిగా దాడి చేసి గాయపరచడాన్ని, అలాగే గుంతకల్ ఐ న్యూస్ దాదాపీర్ పై దాడిని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు%ఇాఆజేఖ% మచ్చా రామలింగారెడ్డి ఖండించారు తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టులపై దాడులు కోల్పోయాయని జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని జర్నలిస్టులకు అన్ని విధాలుగా ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని మచ్చా రామలింగారెడ్డి డిమాండ్ చేశారు అనంతపురం నగరంలో విలేకరులతో మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ రెండు రోజులు కిందట టీవీ9 కెమెరామెన్ హైదరాబాదులో రంజిత్ మీద దాడి చేసిన మోహన్ బాబు





సంఘటన మరువక ముందే మళ్లీ ఈరోజు సంఘటన జరగడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నామని ఇది మంచి పరిణామం కాదని మచ్చా అన్నారు...జర్నలిస్టులపై దాడి చేయడమే కాకుండా కెమెరాలను, సెల్ ఫోన్లను లాక్కొని పగుల గొట్టడాన్ని తీవ్రంగా పరిగణించి వారిని వెంటనే అరెస్ట్ చేయాలని, జర్నలిస్టులపై దాడుల నియంత్రణ కమిటీలను ప్రభుత్వం వెంటనే నియమించాలన్నారు. అన్నారు రాష్ట్రంలో జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. భవిష్యత్తులో జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని జర్నలిస్టులందరినీ ఒక వేదిక పైకి తెచ్చి పోరాటం చేస్తామని%ఇాఆజేఖ% మచ్చ రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులుఅన్నారు.

## సాక్షి, ఐ న్యూస్ జర్నలిస్టులపై దాడి చేసినవారిని
# అరెస్ట్ చేయాలి

అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) ధర్మవరం డివిజన్ కమిటీ

**శ్రీ సత్యసాయి బ్యూరో డిసెంబర్ 13 సూర్య న్యూస్** పులివెందుల నియోజకవర్గం వేముల మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో నీటి సంఘాల ఎన్నికల కవరేజ్ కు వెళ్లిన





సాక్షి టివి రిపోర్టర్ శ్రీనివాసులు, కెమెరామెన్ రాము, సాక్షి పత్రిక రిపోర్టర్ రాజారెడ్డిలపై ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేందుకు వచ్చిన కొంత మంది గుండాలు మూకుమ్మడిగా దాడి చేసి గాయపరచడాన్ని, అలాగే గుంతకల్ ఐ న్యూస్ దాదాపీర్ పై దాడిని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు ఆదినారాయణ, ధర్మవరం డివిజన్ అధ్యక్షులు దాసరి సురేష్, డివిజన్ సెక్రటరీ మద్దెల ఈశ్వర్, డివిజన్ ట్రెజరీ లోచర్ల గణేష్ ఖండించారు. ఈసందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడి చేయడమే కాకుండా కెమెరాలను, సెల్ ఫోన్లను లాక్కొని పగులగొట్టడాన్ని తీవ్రంగా పరిగణించి, వారిని వెంటనే అరెస్ట్ చేయాలని, జర్నలిస్టులపై దాడుల నియంత్రణ కమిటీలను ప్రభుత్వం వెంటనే నియమించాలన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని, దాడి చేసిన వాళ్లని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు కృతజ్ఞతలు తెలియజేసి అభినందించిన
# గోకవరం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ అధ్యాపక బృందం

**కాకినాడ /జగ్గంపేట బ్యూరో డిసెంబర్ 13 సూర్యన్యూస్** జగ్గంపేట మండలం ఇర్రిపాక శివాలయం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు, జగ్గంపేట



శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను గోకవరం జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ కేవస్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలేజీ ఆధ్యాపక బృందం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కలిసి కృతజ్ఞతలు తెలియజేసి శాలువాతో సత్కరించి వెంకటేశ్వర స్వామి వారి రజిత విగ్రహాన్ని జ్ఞాపికగా అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కేవస్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యా సంవత్సరం ఆరంభంలో బుక్స్ పంపిణీ నిమిత్తం మా కాలేజీకి వచ్చిన ఎమ్మెల్యే ఇక్కడ రోడ్డు చూసి చలించిపోయి వెంటనే సిమెంట్ రోడ్డు నిర్మాణానికి గ్రాంట్ శాంక్షన్ చేసి వెంటనే పనులు ప్రారంభించి సిమెంట్ రోడ్డు వేయించి ఈరోజు 500 మంది పిల్లలు బురదలో నడిచే పరిస్థితిని చక్కదిద్ది కాలేజ్ లోపల మొత్తం సిమెంట్ రోడ్డు వేయించి కాలేజీ విద్యార్థుల ఉన్నతి కోసం కృషి చేసిన ఎమ్మెల్యేని ఈరోజు కలిసి అభినందనలు తెలియజేశామని అదేవిధంగా కాలేజీ కాంపౌండ్ వాల్, గ్రౌండ్ ఫిల్లింగ్ చేయించాలని కోరడం ఆయన వెంటనే స్పందించి కాంపౌండ్ వాల్ , గ్రౌండ్ ఫిల్లింగ్ రాబోయే రోజుల్లో పూర్తి చేస్తానని హామీ ఇవ్వారని ఇచ్చిన మాట నిలబెట్టుకునే గొప్ప మనసున్న వ్యక్తి మన శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అని వారు ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మంగ రౌతు రామకృష్ణ, సిద్ధా పవన్ కుమార్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ అధ్యాపక బృందం టి శ్రీనివాస్, పి సంధ్య, పి రేవతి లక్ష్మి, జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు సాగునీటి సంఘాల ఎన్నికలు

ఎన్నికల కోసం సర్వం సిద్ధం చేసిన అధికారులు

**హెలగుండ డిసెంబర్ 13 సూర్య న్యూస్:** మండలంలోని సాగునీటి సంఘాల ఎన్నికలు నేడు అనగా ఈనెల 14న ఎన్నికలు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ సతీష్ కుమార్, ఇరిగేషన్ ఏఈ ఈశ్వర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు



నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షుల పదవులకు ఎన్నికలను నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సమాయత్తం కావాలని తెలియజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం నందు ఇప్పటికే సమావేశాలను ఏర్పాటు చేసి అధికారులు ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించినట్లు తెలిపారు. ఎన్నికల్లో పాల్గొనే ఓటర్లు ఆయకట్టు కింద సాగుదారులై, నీటి పన్ను ఎటువంటి బకాయిలు లేకుండా అన్ని బకాయిలను చెల్లించి ఉండాలని తెలిపారు. వీటితో పాటు మైనర్ ఇరిగేషన్ పరిధిలోని హెబ్బటం చిన్న చెరువు,పెద్ద చెరువులకు సంబంధించి అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా ఎన్నికల అధికారులు పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. హెరీకొలగుండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోక్ దళ్, పంచాయతీరాజ్ ఏఈ యమునప్ప, గృహ నిర్మాణ శాఖ ఏఈ గోపినాథ్ వర్మ, డిప్యూటీ తహసీల్దార్ నిజాముద్దీన్ రెవెన్యూ అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాల పై స్పెషల్ డ్రైవ్ చేపట్టిన...
# కర్నూల్ ట్రాఫిక్ పోలీసులు

నెంబర్ ప్లేట్ లేని 96 వాహనాలను గుర్తించి జరిమానా విధించిన కర్నూల్ ట్రాఫిక్ పోలీసులు

ప్రజలు రహదారి భద్రత నియమాలు పాటించాలి


**కర్నూలు డిసెంబర్ 13 సూర్య న్యూస్** జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు కర్నూల్ పట్టణ డిఎస్పి బాబు ప్రసాద్ ఆధ్వర్యం లో కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ ,ఎస్ఐ



వెంకటేశ్వర్లు, ఆర్ ఎస్ ఐ హుస్సేన్ మరియు సిబ్బంది తో కలిసి కర్నూల్ పట్టణం, సి క్యాంపు కర్నూల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ దగ్గర నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో 96 నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను గుర్తించారు.మోటార్ వాహనాల చట్టం ప్రకారం వారికి జరిమాన విధించడం జరిగింది.వాహన యజమానులు వారి వాహనాల నెంబర్ ప్లేట్లు తీసుకొని వచ్చి వారి వాహనాలకు అమర్చిన తర్వాత వారికి ట్రాఫిక్ నిబంధనలపై కౌన్సిలింగ్ చేసి వాహనాలు ఇవ్వడం జరిగింది.నంబర్ ప్లేట్స్ లేకుండా వెళ్తున్న వాహనాలను ఆపి చట్టరీత్యా చర్యలు తీసుకుంటున్నారు.ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ప్రజలు తమ వాహనాలకు నంబర్ ప్లేట్స్ ఉండాలని, వాహనం నెంబర్ స్పష్టంగా కనిపించే విధంగా నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకోవాలని తెలియజేసారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లఘి%శీ%చరాదని కర్నూల్ ట్రాఫిక్ పోలీసు వారికి ప్రజలు సహకరించగలరని విజ్ఞప్తి చేశారు.

# వినూత్న ఉత్పత్తులు -రైతులకు లాభాలు

**సి బెలగల్ డిసెంబర్ 13 సూర్య న్యూస్** మండలంలో పంట సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా %ఎ%.బెలగల్ మం డలంలోని తిమ్మందొడ్డి, సంగాల గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు.సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు. "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రీయ ఎరువులు, యోధ %జీమీ%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్,



యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఓ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూటిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ఫ్లెస్ (%33%ూ%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీ%- 22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రాన్యూల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ఫ్లెస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తున్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన %+ఓ% శ్రీనివాస రెడ్డి,మరియు %శాఐ% లింగన్న, %ఖీఓ% నాగేష్,గద్దయ్య, కె. కిరణ్ కుమార్ మరియు గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.